RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :251 సోమవారం, జనవరి 05, 2026, పేజీలు -20 వెల :5/-

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావుకు

# సిట్ నోటీసులు




**-ఫోన్ ట్యాపింగ్ కేసులో నవీన్ రావును ప్రశ్నిస్తున్న సిట్ అధికారులు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దర్యాప్తు వేగాన్ని సిట్ అధికారులు పెంచారు. ఈ కేసులో ఎమ్మెల్సీ నవీన్ రావును ఆదివారం సిట్ అధికారులు విచారిస్తున్నారు. దాదాపు నాలుగు గంటలుగా ఆయన విచారణ కొనసాగుతోంది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక పరికరాలు డివైజ్‌లు లు ఉపయోగించి.. అప్పటి ప్రతిపక్షనేతలు, వారి కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేయించారంటూ -మిగతా2లో

# రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల

## మంజూరుపై మంత్రి క్లారిటీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దతండాలో రూ.14 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇవాళ ఖమ్మం రూరల్ ఏదులాపురం మున్సిపాలిటీ టెంపుల్ సిటీ చిన్నతండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో -మిగతా2లో



## హరీష్ రావుపై మరోసారి రెచ్చిపోయిన కవిత..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత మరోసారి హరీష్ రావుపై హాట్ కామెంట్స్ చేశారు. వ్యక్తిగతంగా హరీష్ రావును ఒక్క మాట అంటే సభని బైకాట్ చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఆ అంశంపై వాకౌట్ చేస్తే.. తరువాత సభకు రావొచ్చు కదా? అని అన్నారు. ఆదివారం నాడు సూర్యాపేటలో మీడియాతో మాట్లాడిన కవిత.. అసెంబ్లీ జరిగిన తీరుపైనా.. హరీష్ రావుపైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో బిల్లులపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం ఉండొద్దా? అని ప్రశ్నించారామె. సభ నుంచి వాకౌట్ చేయాలనే నిర్ణయం హరీష్ రావుదేనా? అని ప్రశ్నించారు కవిత. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఒక గుంపును తయారు చేస్తున్నారని అన్నారు. -మిగతా2లో

### బాబోయ్.. టైగర్ మళ్లీ ఎంట్రీ..

## భయాందోళనలో ప్రజలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తోంది. ముఖ్యంగా గంగారం, కొత్తగూడ మండలాల్లో పులి కదలికలు గుర్తించినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. పులి సంచారంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. 2



## సంక్రాంతికి ఊరెళ్లే వారికి అలర్ట్ : సీపీ సజ్జనార్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వెళ్లేవారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, నగర పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు ముందస్తు జాగ్రత్తగా తమ సమీప పోలీస్ స్టేషన్ లేదా బీట్ ఆఫీసర్‌కు సమాచారం అందించాలని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ కోరారు. -మిగతా2లో



## మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ నీళ్ల దోపిడి చేస్తుందంటూ మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలపై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తూర్పు జగ్గారెడ్డి మాట్లాడుతూ నీళ్ల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన తర్వాతే తెలంగాణకు నీళ్లు వచ్చినట్లు మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారంటూ వ్యంగ్యంగా అన్నారు.కాళేశ్వరం వల్లే తెలంగాణ ప్రజలు నీళ్లు తాగుతున్నారని ప్రచారం చేశారని బీఆర్ఎస్ -మిగతా2లో



## సీనియర్ న్యాయవాదితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్విని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముంబయిలో కలిశారు. పోలవరం నల్లమల సాగర్‌పై రాష్ట్ర పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సమర్థ వాదనలు వినిపించాలని సీఎం సూచించారు. అన్ని ఆధారాలను సిద్ధం చేసుకోవాలని అధికారులను సీఎం, మంత్రి అప్రమత్తం చేశారు.

## రేవంత్ పాలనలో పాలమూరు ప్రజలకు నిరాశే మిగిలింది: ఎంపీ రఘునందన్



**రెండేళ్ల తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మెదక్ లోక్‌సభ సభ్యుడు ఎం. రఘునందన్ రావు జోస్యం చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే పాలమూరు ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అసెంబ్లీలో చర్చలను వ్యక్తిగత దూషణలకు తావు లేకుండా సబ్జెక్టు మీదనే జరపాలంటూ అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఆయన సూచించారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు ఐబీ గెస్ట్ హౌస్‌లో బీజేపీ నియోజకవర్గం ముఖ్య నేతల సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డితోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. శాసనసభలో పాలమూరు, -మిగతా2లో

## అస్సామ్ స్క్రీనింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ప్రియాంక గాంధీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. అస్సామ్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ పార్టీ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీకి కీలక బాధ్యతలు అప్పగించింది. దీంతో ఆమె.. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించే స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. గతంలో ఉత్తర్ ప్రదేశ్ బాధ్యతల నుంచి తప్పుకున్న తర్వాత ప్రియాంకకు లభించిన తొలి సంస్థాగత బాధ్యత ఇదే కావడం



విశేషం. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రియాంక కమిటీలో లోక్‌సభ సభ్యులు ఇమ్రాన్ మసూద్, సప్తగిరి శంకర్, సిరివెల్ల ప్రసాద్‌లు మెంబర్స్‌గా ఉన్నారు.ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖరారు, ఎన్నికల ముందు జరగాల్సిన -మిగతా2లో

## అమెరికా కనుసన్నల్లో వెనెజువెలా వ్యవహారాలు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** వెనెజువెలా అధ్యక్షుడు మదురోను అమెరికా అదుపులోకి తీసుకున్నాక పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే దేశ నూతన అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రీగెజ్ బాధ్యతలు చేపట్టారు. ఇకపై ఆ దేశ వ్యవహారాలన్నీ అమెరికా కనుసన్నల్లోనే సాగనున్నాయని అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పరిణామాలు భారత్‌కు లాభించనున్నాయని అంటున్నారు.



**వెనెజువెలాలో ఓఎన్‌జీసీ..**

ఒకప్పుడు వెనెజువెలా నుంచి భారత్ భారీ స్థాయిలో ముడి చమురును దిగుమతి చేసుకుని ఇక్కడి రిఫైనరీల్లో శుద్ధి చేసేది. 2020లో వెనెజువెలాపై ఆంక్షల విధింపునకు -మిగతా2లో

## రైల్వేస్టేషన్ పార్కింగ్‌లో భారీ అగ్నిప్రమాదం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కేరళలోని త్రిసూర్ రైల్వేస్టేషన్ పార్కింగ్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో వందలాది బైకులు దగ్ధమయ్యాయి. పెయిడ్-పార్కింగ్ షెడ్‌లో ఉదయం 6.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగినట్లు అధికారులు పేర్కొన్నారు. ఓ విద్యుత్తు తీగ బైక్‌లపై తెగిపడడంతో నిప్పు రవ్వలు వచ్చినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద సమయంలో 400 వరకు ద్విచక్ర వాహనాలు అక్కడ ఉన్నాయని.. వాటిలో చాలావరకు కాలిపోయాయని తెలిపారు. -మిగతా2లో



## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై మంత్రి క్లారిటీ

-మొదటిపేజీ తరువాయి: ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దతండాలో రూ.14 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇవాళ ఖమ్మం రూరల్ ఏదులాపురం మున్సిపాలిటీ టెంపుల్ సిటీ చిన్నతండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. పేదవారికి భద్రత కల్పించాలని అనేక కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని భోజనం పెట్టిందని ఆరోపణలు చేశారు. తమ ఇందిరమ్మ ప్రభుత్వంలో మెస్ చార్జీలతో పాటు కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా చేసుకుంటూ పోతున్నామని చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా బొమ్మలు చూపించమని చెప్పుకొచ్చారు. ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

## సంక్రాంతికి ఊరెళ్లే వారికి అలర్ట్ : సీపీ సజ్జనార్

-మొదటిపేజీ తరువాయి: సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వెళ్లేవారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, నగర పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు ముందస్తు జాగ్రత్తగా తమ సమీప పోలీస్ స్టేషన్ లేదా బీట్ ఆఫీసర్‌కు సమాచారం అందించాలని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ కోరారు. ఇలా సమాచారం ఇవ్వడం వల్ల పోలీసులు తమ రెగ్యులర్ పెట్రోలింగ్‌లో ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతారని, తద్వారా నేరాల నియంత్రణలో ప్రజల సహకారం కీలకమని ఆయన తెలిపారు.

## అస్సాం స్క్రీనింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ప్రియాంక గాంధీ

-మొదటిపేజీ తరువాయి: ప్రియాంక కమిటీలో లోక్‌సభ సభ్యులు ఇమ్రాన్ మసూద్, సప్తగిరి శంకర్, సిరివెల్ల ప్రసాద్‌లు మెంబర్స్‌గా ఉన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖరారు, ఎన్నికల ముందు జరగాల్సిన అంతర్గత సంప్రదింపులు వంటి వాటిని ఈ కమిటీ నిర్వహించనుంది. అస్సాంతో పాటు 2026లో ఎన్నికలు జరగనున్న మరో మూడు రాష్ట్రాలు, ఓ కేంద్రపాలిత ప్రాంతానికీ చైర్మన్లను నియమించింది ఏఐసీసీ. అందులో భాగంగా పశ్చిమ్ బెంగాల్ స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఆ పార్టీ సీనియర్ నేత బీకే.హరిప్రసాద్‌కు బాధ్యతలు అప్పగించింది. ఇక.. కేరళ బాధ్యతలను రాజ్యసభ మాజీ సభ్యులు మధుసూదన్ మిస్త్రీకి తమిళనాడు, పుదుచ్చేరిలకు ఛత్తీస్‌గఢ్ మాజీ ఉప ముఖ్యమంత్రి త్రిభునేశ్వర్ సారన్ సింగ్ దేవ్‌లకు అప్పగిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. అఅస్సాంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఆశించిన స్థాయి ఫలితాలు రాలేదు. ఈ నేపథ్యంలో కొత్త ఎత్తుగడలో భాగంగా ఆ రాష్ట్రంలో జయకేతనం ఎగురవేసే దిశగా ప్రియాంక గాంధీకి బాధ్యతలు అప్పగించింది అధిష్ఠానం. ఆ రాష్ట్రంలో మొత్తం 126 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది బీజేప నేతృత్వంలోని ఎన్డీయే కూటమి. అయితే.. ఎన్డీయే కూటమికి పోటీగా కాంగ్రెస్ వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి బరిలోకి దిగనుంది. ఈ నేపథ్యంలో ప్రియాంక గాంధీకి స్క్రీనింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## రైల్వేస్టేషన్ పార్కింగ్‌లో భారీ అగ్నిప్రమాదం

-మొదటిపేజీ తరువాయి: ఓ విద్యుత్తు తీగ బైక్‌లపై తెగిపడడంతో నిప్పు రవ్వలు వచ్చినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద సమయంలో 400 వరకు ద్విచక్ర వాహనాలు అక్కడ ఉన్నాయని.. వాటిలో చాలావరకు కాలిపోయాయని తెలిపారు. వాహనాలతో పాటు టిన్ షీట్‌ల షెడ్ మంటల్లో దెబ్బతిన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మూడు అగ్నిమాపక శకటాల సాయంతో మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంపై పోలీసులు, రైల్వే అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

## రాజేష్ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి: కల్వకుంట్ల కవిత

తెలంగాణ పత్రిక ప్రతినిధి :
సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో జరిగిన కస్టోడియల్ డెత్ కేసులో మృతుడు కర్ల రాజేష్ (30, దళిత యువకుడు) కుటుంబాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇవాళ పరామర్శించారు. నవంబర్ 2025లో పోలీస్ కస్టడీలో రాజేష్ మరణించిన ఘటనపై కవిత తీవ్రంగా స్పందించారు. రాజేష్ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, నేరస్థులైన పోలీసులను కఠినంగా శిక్షించాలని కవిత డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే నలమద పద్మావతి రెడ్డి 'ప్రజలే నా కుటుంబం' అని చెప్పుకుంటూ.. బాధిత కుటుంబానికి న్యాయం ఎందుకు చేయడం లేదని కవిత ప్రశ్నించారు. అలాగే, స్థానిక మంత్రి కూడా రాజేష్ మరణానికి బాధ్యత వహించాలని ఆమె అన్నారు. దశలవారీగా న్యాయం కోసం పోరాడుతున్న దళిత సోదరులకు కవిత అభినందనలు తెలిపారు. ఈ ఘటనపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ విచారణ జరుపుతోంది.. కొందరు పోలీసు అధికారులపై చర్యలు తీసుకున్నారు. బాధిత కుటుంబం.. మృతుడు రాజేష్ పోలీసు హింసకు గురైనట్టు ఆరోపిస్తోంది. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని కవిత అంటున్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావుకు సిట్ నోటీసులు

-మొదటిపేజీ తరువాయి: అంతేకాకుండా బీఆర్ఎస్ పార్టీలోని పలువురి అగ్రనేతలతో నవీన్ రావుకు దగ్గర సంబంధాలు ఉన్నట్లు సమాచారం. ఈ ట్యాపింగ్ కేసులో గత ప్రభుత్వంలో ఎస్ఐబీ అధికారులను ఈ నవీన్ రావు ఎలా ఉపయోగించుకున్నారనే అంశంపై ఆయనను సిట్ అధికారుల బృందం ప్రశ్నిస్తోంది. ఎక్కడెక్కడ పరికరాలు ఏర్పాటు చేసి.. ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడ్డారనే అంశంపై ఆయన నుంచి సిట్ అధికారులు కూపీ లాగుతున్నారు. అలాగే ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతోపాటు ఇదే కేసులో అరెస్టయిన మాజీ ఎస్ఐబీ అధికారులతో ఉన్న సంబంధాల గురించి నవీన్ రావు నుంచి సిట్ అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసుల బాధితులైన పలువురు రాజకీయ నేతల స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి సారి నవీన్ రావు స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేస్తున్నారు. నవీన్ రావు స్టేట్‌మెంట్ ఆధారంగా మరికొందరు బీఆర్ఎస్ ముఖ్య నేతలను సిట్ అధికారులను విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# హరీష్ రావుపై మరోసారి రెచ్చిపోయిన కవిత

-మొదటిపేజీ తరువాయి: అసెంబ్లీ బయట సభలు పెట్టడం కంటే.. చట్ట సభల్లో మాట్లాడటం మంచిదని.. ఈ అవకాశం వదులుకోవడం కరెక్ట్ కాదని కవిత అభిప్రాయపడ్డారు. గుంటనక్క హరీష్ రావు వ్యవహారం.. తోక కుక్కను ఊపినట్లుగా ఉందంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు కవిత. కృష్ణా పంపకాలల్లో హక్కులు తగ్గించి హరీష్ సంతకం ఎందుకు పెట్టాడో చెప్పి.. పీపీటీ చేయాలని కవిత డిమాండ్ చేశారు. హరీష్ రావు ధన దాహం కోసమే జూరాలా నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చారని ఆరోపించారు. హరీష్ రావు నిర్ణయాలతోనే సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఇదే సమయంలో అసెంబ్లీలో ప్రభుత్వ తీరుపైనా కవిత మండిపడ్డారు. అసెంబ్లీలో కేసీఆర్ తప్పులు చేశాడనే తప్ప.. కృష్ణా నది నీటి వాటాపై చర్చే పెట్టడం లేదన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంచుకుంటే ఉత్తరం రాసి వదిలేశారని విమర్శించారామె. కృష్ణా నీటిపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు సమగ్ర చర్చ జరపడం లేదని ప్రశ్నించారు. తుంగభద్ర, కృష్ణా నీటిపై కర్నాటకతో పేచీ ఉంటే.. రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నా ఎందుకు పరిష్కరించడం లేదన్నారు. కురచ స్వభావంతో గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ తమ తప్పులను కప్పిపుచ్చుకుంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై కవిత మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక అప్పర్ భద్ర జాతీయ హోదా తొలగించాలని.. ఆల్మట్టి ఎత్తు తగ్గించాలనే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# బాబోయ్.. టైగర్ మళ్లీ ఎంట్రీ.. భయాందోళనలో ప్రజలు

-మొదటిపేజీ తరువాయి:

### పులి పాదముద్రలు

గంగారం మండలం దుబ్బగూడెం, జంగాలపల్లి అడవుల్లో పులి పాదముద్రలు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఫారెస్ట్ అధికారులు, వన్యప్రాణి సంరక్షణ అధికారులు అటవీ సమీప ప్రాంతాలను పరిశీలించారు. పులి స్థానిక ప్రాంతాల్లో తిరుగుతుందని గుర్తించామని అన్నారు. అలాగే, కొత్తగూడ మండలంలోనూ పులి సంచరించినట్లు స్థానికంగా ప్రచారం జరిగింది. పులి గ్రామంలోకి వస్తే ప్రజల భద్రతకు ముప్పు కలిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

### అధికారులు అప్రమత్తత

ఈ క్రమంలో వన్యప్రాణి, పోలీసు అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. పులిని పట్టుకోవడానికి అధికారులు చర్యలు చేపట్టారు. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రజలకు మరింత భద్రత కల్పించాలని అధికారులు భావించారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో చిన్నపాటి బందోబస్తు, గేట్లు పెట్టి కాపాడేందుకు చర్యలు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దండోరా వేయించారు. అడవి ప్రాంతాల దగ్గరగా వెళ్లేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు కోరారు. ప్రజలు రాత్రిపూట అటవీ దగ్గరకు వెళ్లవద్దని, అటువైపుగా ప్రయాణించవద్దని అధికారులు సూచించారు.

# మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు: జగ్గారెడ్డి

-మొదటిపేజీ తరువాయి: కాళేశ్వరం వల్లే తెలంగాణ ప్రజలు నీళ్లు తాగుతున్నారని ప్రచారం చేశారని బీఆర్ఎస్ అగ్రనేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పాలనలో అసలు ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. కృష్ణా జలాలపై సీఎం రేవంత్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాస్తవాలు మాట్లాడారని పేర్కొన్నారు. మాజీ ప్రధాని నెహ్రూ హయాంలో నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్ట్‌లు నిర్మాణం జరిగిందని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఇక సింగూరు, మంజీరా డ్యామ్‌లు సైతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించారని వివరించారు. హైదరాబాద్ మహానగర ప్రజలకు సింగూరు, మంజీరా డ్యామ్‌ల ద్వారా తాగునీరు అందుతుందని జగ్గారెడ్డి తెలిపారు. సింగూరు, మంజీరా డ్యామ్ నీళ్లు తాగలేదని చెప్పగలరా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. 2014లో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులు పూర్తి చేయాలని.. నాటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కోరితే వారిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. కృష్ణానదిపై పెండింగ్ ప్రాజెక్టులు నిర్మించాలని ఈ పదేళ్లలో మీకు గుర్తు రాలేదా? అంటూ బీఆర్ఎస్ అగ్రనేతల్లో ఒకరైన హరీశ్ రావును టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి బల్ల గుద్ది మరి ప్రశ్నించారు.

# రేవంత్ పాలనలో పాలమూరు ప్రజలకు నిరాశే మిగిలింది: ఎంపీ రఘునందన్

-మొదటిపేజీ తరువాయి: ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. శాసనసభలో పాలమూరు, కృష్ణా జలాలపై మాట్లాడకుండా ఒకరిపై ఒకరు తిట్టుకోవడానికే సరిపోతుందంటూ అధికార, విపక్ష పార్టీలపై మండిపడ్డారు. అసెంబ్లీలో బీఆర్ఎస్.. కాంగ్రెస్‌ను తిట్టడం, కాంగ్రెస్‌ను బీఆర్ఎస్ తిట్టడమే తప్పా.. చిత్తశుద్ధితో చర్చ జరగడం లేదన్నారు. వలసల జిల్లాగా ఉన్న పాలమూరుకు పదేళ్ల పాలనలో బీఆర్ఎస్, రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఏదో చేస్తాడని నమ్మిన ప్రజలకు నిరాశే మిగిలిందని వ్యంగ్యంగా అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రెండు పార్టీలు.. నష్టం చేస్తూనే ఉన్నాయన్నారు. ఈ రెండు పార్టీలకు విజన్ లేదని చెప్పారు. ప్రతి చేనుకు నీరు.. ప్రతి చేతికి పని లక్ష్యంతో బీజేపీ నదుల అనుసంధానం పేరిట దేశవ్యాప్తంగా కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మాత్రం నువ్వెంత తిన్నవు, నేనెంత తినాలే అనే ధ్యాసలోనే ఉన్నారన్నారు. శాసన సభలో ఓ మంత్రి పవర్ ప్రజంటేషన్ ఇస్తే ప్రతిపక్ష నేత మరో ప్రజంటేషన్ ఇస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను మభ్య పెట్టడమే తప్ప కృష్ణా జలాల పంపిణీ, పాలమూరు విషయంలో నాటి బీఆర్ఎస్‌కు నేటి కాంగ్రెస్‌కు తేడా లేదని వివరించారు. ఈ రెండు పార్టీల సీఎంలు పాలమూరు ప్రజలను వంచించి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా 20 మంది ఎమ్మెల్యేలు లేకపోవడం విడ్డూరమని ఎంపీ రఘునందన్ పేర్కొన్నారు.

# అమెరికా కనుసన్నల్లో వెనెజువెలా వ్యవహారాలు..

-మొదటిపేజీ తరువాయి: ఒకప్పుడు వెనెజువెలా నుంచి భారత్ భారీ స్థాయిలో ముడి చమురును దిగుమతి చేసుకుని ఇక్కడి రిఫైనరీల్లో శుద్ధి చేసేది. 2020లో వెనెజువెలాపై ఆంక్షల విధింపునకు మునుపు రోజుకు సగటున 4 లక్షల బ్యారెళ్ల ముడి చమురు భారత్‌కు దిగుమతయ్యేది. ఆంక్షల దెబ్బతో ఈ దిగుమతులు చాలా వరకూ తగ్గిపోయాయి. ఇక భారత ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్‌కు తూర్పు వెనెజువెలాలోని శాన్‌క్రిస్టోబాల్ చమురు క్షేత్రంలో 40 శాతం వాటా ఉంది. వెనెజువెలా ప్రభుత్వ రంగ సంస్థ పీడీవీఎస్‌ఏ చేతుల్లో మిగతా 60 శాతం వాటా ఉంది. కానీ అమెరికా ఆంక్షల తరువాత అక్కడి కార్యకలాపాలు దాదాపుగా నిలిచిపోయాయి. 2014 నాటికే వెనెజువెలా ప్రభుత్వం ఓఎన్‌జీసీకి దాదాపు 1 బిలియన్ డాలర్ల మేర డివిడెండ్ చెల్లించాలి. ప్రస్తుతం ఈ బాకీ దాదాపు రెట్టింపైనట్టు సమాచారం. అయితే, వెనెజువెలా వ్యవహారాలు అమెరికా చేతుల్లోకి వెళ్లాక భారత్‌కు బాకీలు వసూలయ్యే అవకాశం ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. అంతేకాకుండా ఓఎన్‌జీసీ మళ్లీ శాన్ క్రిస్టోబాల్ ఆయిల్ ఫీల్డ్స్‌లో తన కార్యకలాపాలు ముమ్మరం చేసే అవకాశం ఉంది. శాన్ క్రిస్టోబాల్ ఆయిల్ ఫీల్డ్స్‌లో ప్రస్తుతం ముడి చమురు వెలికితీత రోజుకు సుమారు 10 వేల బ్యారెళ్లుగా ఉంది. అమెరికా ఆంక్షలు తొలగిపోతే రాబోయే రోజుల్లో చమురు వెలికితీత లక్ష బ్యారెళ్లకు చేరే అవకాశం ఉంది. తద్వారా బాకీలు వసూలు కావడంతో పాటు కనకవర్షం కురవడం ప్రారంభం అవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. శాన్ క్రిస్టోబాల్ ఆయిల్ ఫీల్డ్‌తో పాటు కారబోబో ఆయిల్ ఫీల్డ్‌లోనూ ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్‌కు 11 శాతం వాటా ఉంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు చెరో 3.5 శాతం వాటాలున్నాయి. ఈ చమురు క్షేత్రంలో కూడా మెజారిటీ వాటా పీడీవీఎస్‌ఏదే. ఇక అమెరికా రంగంలోకి దిగాక పీడీవీఎస్‌ఏను పునర్‌వ్యవస్థీకరించడమో లేదా మరో అమెరికా చమురు సంస్థకు అప్పగించడమో జరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
సోమవారం,
జనవరి 05 2026
కరీంనగర్


## అయ్యప్ప మహా పడిపూజలో పల్గొన్న ప్రముఖ బిల్డర్, విద్యాదాత, సంఘ సేవకులు

- విద్యా సంస్థల క్యాలెండరు ఆవిష్కరణ

కామారెడ్డి , జనవరి 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలు విద్యాసంస్థల నిర్వాహకులు గురువేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన అయ్యప్ప మహా పడిపూజలో కామారెడ్డి జిల్లాలోని బిపేట మండలం జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ బిల్డర్, విద్యాదాత, సంఘ సేవకులు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. గురువేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివేకానంద బి టాపర్స్ పాఠశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల, పిజెఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాల, మంజీరా డిగ్రీ, పీజీ కళాశాల, కౌటిల్య ఎడ్యుకేషనల్ అకాడమీ, ఎస్ ఏ వి సి ఒకేషనల్ కళాశాల తదితర విద్యాసంస్థల క్యాలెండర్ లను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుభాష్



రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రతినిత్యం వారు ఉన్నత లక్ష్యాల వైపు అడుగు వేసేలా కృషి చేస్తున్న గురువేందర్ రెడ్డి ని అభినందించారు. ఈ విద్య జ్యోతి ఇలాగే కొనసాగుతూ కామారెడ్డి నుండి మరింత మంది విద్యార్థులను మేధావులుగా తయారు చేసి దేశానికి అందించాలన్నారు. అనంతరం అయ్యప్ప మాల ధారణ చేస్తూ 18 సంవత్సరాల పూర్తి చేసుకున్న గురువేందర్ రెడ్డి కి కంకణ ధారణ



చేసి అయ్యప్ప స్వాములు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, మంజీరా డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, లెక్చరర్ గోపాల్ రెడ్డి, జనగామ గ్రామ సర్పంచి మట్ట శ్రీనివాస్, ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు బీబీపేట మాజీ వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, అశోక్ గౌడ్, చాట్ల బాబు, ఒడ్డే సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

- తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 12న కామారెడ్డిలో మెగా రక్తదాన శిబిరం

కామారెడ్డి ,జనవరి 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుంది అలాంటి చిన్నారులు తెలంగాణ రాష్ట్రంలో 8 వేల మంది, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 200 మంది ఉన్నారు ఉన్నారు ఆ చిన్నారుల ప్రాణాలు కాపాడడం కోసం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 12 సోమవారం రోజున ఉదయం 9 గంటల నుండి లక్ష్మీదేవి గార్డెన్స్ లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఒక రక్తదాత ఇచ్చే రక్తంతో ఒక చిన్నారి 15 రోజులపాటు కాపాడవచ్చును.ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రాణదాతలుగా నిలవాలని కోరుకుంటున్నాం. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసే ప్రతి రక్తదాతకు ప్రశంసా పత్రాన్ని మరియు కీ చైన్ ను అందజేయడం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఉన్న యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు గ్రామ సర్పంచులు నాయకులు ప్రతి ఒక్కరు ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసే బాధ్యతను తీసుకోవాలని మనవి చేస్తున్నాము. ఈ యొక్క విలువైన సమాచారాన్ని అన్ని గ్రూపులకు పంపించి ఎక్కువ సంఖ్యలో రక్తదాతలు వచ్చే విధంగా ప్రయత్నించగలరని పేరుపేరునా మనవి మనం చేసే ఈ విలువైన సహాయం ఒక చిన్నారి ప్రాణాలను 15 రోజులపాటు కాపాడుతుంది అనే విషయాన్ని మరిచిపోకూడదు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా





- బిహెచ్ఇఎల్ డిపోలో అవగాహన కార్యక్రమాలు

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 4 తెలంగాణ పత్రిక

జనవరి 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బిహెచ్ఇఎల్ డిపోలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో బస్సు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డిపో మేనేజర్ శ్రీమతి సుధ డ్రైవర్లకు అవగాహన కల్పించి, రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామచంద్రాపురం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కల్పన గారి ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించారు. అలాగే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శిరీష, గౌతమ్ లు డిపో మేనేజర్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు రోడ్డు భద్రత, పాటించాల్సిన ట్రాఫిక్ నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమం డ్రైవర్లలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రమాదాల నివారణకు దోహద పడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## వెలిమెల విద్యుత్ నగర్‌లను తెల్లాపూర్ డివిజన్‌లోనే కొనసాగించాలి

- తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 4 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వెలిమెల, న్యూ ఎంఐజీ విద్యుత్‌నగర్ కాలనీలను తెల్లాపూర్ డివిజన్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు భారీగా ఆందోళనకు దిగారు. విద్యుత్‌నగర్‌లో నిర్వహించిన ఈ రిలే నిరాహార దీక్షకు తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి నాయకత్వం వహించారు. వెలిమెలను ముత్తంగిలోకి, న్యూ ఎంఐజీ విద్యుత్‌నగర్‌ను భారతి నగర్ డివిజన్‌లో కలపాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. తెల్లాపూర్‌కు సమీపంలో ఉన్న ఈ ప్రాంతాలను ఇతర డివిజన్లలో విలీనం చేయడం వల్ల పరిపాలనా సమస్యలు, ప్రజలకు అనవసర ఇబ్బందులు తలెత్తుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి



మాట్లాడుతూ, పరిపాలనా సౌలభ్యం, ప్రజల అవసరాలు, భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వెలిమెల, విద్యుత్‌నగర్ ప్రాంతాలను తెల్లాపూర్ డివిజన్‌లోనే కొనసాగించాలని స్పష్టం చేశారు. సర్కిల్ కార్యాలయాన్ని కూడా తెల్లాపూర్‌లోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి ఏకపక్షంగా తీసుకున్న ఈ తికమక నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రిలే నిరాహార దీక్షను మరింత



ఉధృతం చేస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకూ వెనుకాడబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పట్టించుకోకపోతే భవిష్యత్తులో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు కోల్పోవడం ఖాయమని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్ ,మాజీ కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

## దమ్మపేట గౌడ యూత్ కమిటీ ఎన్నిక



తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 4

దమ్మపేట గౌడయూత్ కమిటి ఎన్నిక దమ్మపేట గౌడ సంఘం కార్యాలయం లొ నిర్వహించడం జరిగింది గౌరవ అధ్యక్షుడుగా పానుగంటి సందీప్, గౌరవ సలహాదారుడిగా పానుగంటి మణికంఠ, అధ్యక్షుడిగా యార్లగడ్డ మణికంఠ, కోశాధికారిగా మట్టా మధు, సింహాద్రి సాయి, యార్లగడ్డ రాజా, మిగిలిన సభ్యులనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఎన్నిక అనంతరం అధ్యక్షుడు మణికంఠ మాట్లాడుతూ యూత్ కి భవిష్యత్తు కార్యాచరణ గురించి దిశ నిర్దేశం చేశారు.యూత్ కమిటి సభ్యత్వ రుసుము 100 రూపాయలు గా నిర్ణయించడం జరిగింది. ఈ సంక్రాంతిని పురస్కరించుకోని దమ్మపేట గౌడ బజారు నందు ది:11.01.2026 ఉదయం ముగ్గుల పోటీలు నిర్వహించాలి నిర్ణయం తీసుకున్నారు మొదట బహుమతిగా 5000 రూపాయలు రెండవ బహుమతిగా 3000 రూపాయలు మూడవ బహుమతిగా 2000 రూపాయలు నీ నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలు ద్వారా ముందుకు సాగాలి అని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పానుగంటి సందీప్, యార్లగడ్డ మణికంఠ, పానుగంటి మణికంఠ,గొల్లపల్లి వెంకటేష్,వీరంకి చరణ్, పానుగంటి గణేష్, పానుగంటి లోకేష్,మయూరి శ్రీకాంత్, మయూరి హర్ష, పానుగంటి శ్రీరామ్, యార్లగడ్డ హరిబాబు, చిలుకుబత్తుల విజయ్, వీరంకి బాబీ, పానుగంటి భార్గవ్, సిరిబత్తుల భూషణం, మిడత వేణు,జి ప్రసన్నకుమార్, వీరంకి చెన్నరావు, పాల్గొన్నారు.

## పంచాయతీ పాలకవర్గానికి సన్మానం



కామారెడ్డి, జనవరి 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ గ్రామపంచాయతీ సర్పంచ్ ఐరేని నరసయ్య, ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులు పాలకుర్తి, బీసు సతీష్ శేఖర్, ఐరేని లత రాజేందర్, బత్తిని సునీత సిద్ధ రాములు, తదితరులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా మీడియా కోఆర్డినేటర్ అందే గణేష్, దోమకొండ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేక నాగరాజు, దోమకొండ గౌడ సంఘం అధ్యక్షుడు రాజనర్స గౌడ్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మెర గంగాధర్, సీనియర్ పాత్రికేయులు బండారు శంకర్, బీసు సంతోష్ కుమార్, నాయకులు కూర చంద్రం, దుర్గారెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండలో పెన్షన్లు పంపిణీ పరిశీలించిన మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల గౌడ్

కామారెడ్డి, జనవరి 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని దుబ్బ బంగ్లాలో పెన్షన్ పంపిణీ ప్రక్రియను మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల గౌడ్ పరిశీలించారు. సిబ్బందితో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. పోస్ట్ మాస్తార్ సురేష్‌కు, గడి కోట సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెన్షన్లను నేరుగా బ్యాంక్ ఖాతలో వేయాలని పింఛన్ దారులు మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల గౌడ్ ను కోరగా ఇట్టి విషయము రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఇంచార్జ్ మంత్రి సీతక్కకు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇల్లందకుంట వాసవి క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం

- వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వేణు సెక్రెటరీ చిదురాల వెంకటేశ్వర్లు కోశాధికారి గుండా అన్వేష్.



హుజురాబాద్ జనవరి 04 (తెలంగాణ పత్రిక)

ఇల్లందకుంట వాసవి క్లబ్ నూతన ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం జరిగింది. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కండెం వేణు సెక్రెటరీ చిదురాల వెంకటేశ్వర్లు కోశాధికారి గుండా అన్వేష్ ప్రమాణ స్వీకరం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నర్ పుల్లూరి బాల మోహన్ ఆర్ సి రామిడి శ్రీనివాస్ రీజినల్ సెక్రటరీ గుండా కేదారి చీఫ్ గెస్ట్ ఇల్లందుల కిషోర్ కే సి జి ఎఫ్ పవిత్రం శ్రీనివాస్,ఎల్లంకి ప్రదీప్,కేశెట్టి సంతోష్ కుమార్,గంప సురేందర్,జోన్ చైర్ పర్సన్ అయిత రమేష్, లెంకల పల్లి శరత్ కుమార్, వైస్ గవర్నర్ తంగళ్ళ పల్లి రాజ భాస్కర్, డిస్టిక్ క్యాబినెట్ జైంట్ సెక్రెటరీ ఆకినపల్లి శ్రీనివాస్,డిస్టిక్ కోఆర్డినేటర్ గో సేవ రావికంటి నీలకంఠం, రావికంటి మధుబాబు, వాసవి క్లబ్ సభ్యులు గూండా శ్రీనివాస్, గుండా సునీల్,దేవునూరి వెంకటేశ్వర్లు,చిదురల నాగేష్ గుప్తా, మునుగోటి వెంకన్న,రామిడి శ్రీరాములు,మాడిశెట్టి రాంబాబు, అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ప్రెసిడెంట్ కాసం నగేష్ వాసవి క్లబ్ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉల్గేరా రోడ్డు సమస్య కోసం ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

- గొల్ల నరసింహ యాదవ్ సర్పంచ్

తెలంగాణ పత్రిక రైకోడ్ మండల్ జనవరి 4:



హుల్గెర రోడ్డు సమస్య గురించి గ్రామ ప్రజలు అందరూ కలిసి తమ ఊరికి బస్సు సౌకర్యం రోడ్ సౌకర్యం కల్పించాలని ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ గారికి తమ సమస్యలను తెలపడం జరిగింది. ఎంపీ గారు సాను కూలంగా స్పందించినారు. తప్పకుండా మీ సమస్యలను తీరుస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉల్గేరా సర్పంచ్ గారు మరియు గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఏపూరి బ్రహ్మం పార్థివ దేహానికి నివాళులర్పించిన దమ్మపేట మండల సమితి



తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 4

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం దమ్మపేట సిపిఐ కార్యకర్తలు ఇల్లందు పట్టణవాసి అయిన ఏపూరి బ్రహ్మం ఇటీవల అనారోగ్యంతో మరణించగావారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏపూరి బ్రహ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రైతు సంఘం ఏఐకేఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భారత కమ్యూనిస్టు పార్టీ కోసం ఎంతగానో కృషి చేశారని వారి అకాల మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ సభ్యులు తంగెళ్ళమూడి శివకృష్ణ, దమ్మపేట మండల సహాయ కార్యదర్శి యార్లగడ్డ మణికంఠ పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న... ఎమ్మెల్యే రామారావు పటేల్



ముధోల్: 04జనవరి (తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరస్తు ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం ఎమ్మెల్యే రామారావు పటేల్ పని చేస్తున్నారని బిజెపి యువ నాయకులు పట్టే పురం సతీష్ రెడ్డి అన్నారు. గత శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ముధోల్ మండలంలోని అష్ట గ్రామానికి తారు రోడ్డు వేయిస్తానని ప్రజలకు హామీని ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ముధోల్ నుండి విట్టోలి తాండ, విట్టోలి నుండి అష్ట గ్రామం వరకు డబుల్ రోడ్డుకు ప్రభుత్వం ద్వారా నిధులను మంజూరు చేయించారు. గత నవంబర్ నెలలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మూడు నెలల్లోనే పనులను పూర్తి చేస్తానన్న మాటను నిలుపుకున్నారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రోడ్డు పనులను వేగవంతంగా కొనసాగిస్తున్నారు. దీంతో అష్టా గ్రామస్తులు, బిజెపి కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

## హరిహర క్షేత్ర పోషణ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

- వేద ఐ,ఈ ఏన్ టీ హాస్పిటల్ జమ్మికుంట..




వీణవంక ప్రతినిధి, జనవరి 4 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ హరి హర క్షేత్ర పోషణ సమితి ట్రస్టు ఆధ్వర్యంలో మీ ఆరోగ్యమే మా ప్రాధాన్యత అంటూ ట్రస్ట్ సభ్యులు పత్తి దిలీప్ రెడ్డి, పత్తి సర్వోత్తమ రెడ్డి ప్రోత్సాహంతో వేద ఈఎన్టీ,ఐ హాస్పిటల్ జమ్మికుంట వారి సౌజన్యంతో ప్రజల ఆరోగ్య సేవే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరం- కంటి చెవి ముక్కు గొంతు పరీక్షలు అన్ని వయసుల వారికి ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్వహించడం జరిగింది ఉచితంగా అందించే సేవలు,దగ్గర చూపుకు కంటి అద్దాలు, చుక్కల మందు, కావాల్సిన మందులు పరిమితంగా ఇచ్చారు. ఈ ఎన్ టీ లో ఎండోస్కోపి పరీక్షలకు 50 శాతం రాయితీ ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి 250 మంది గ్రామ ప్రజలు వినియోగించుకోవడం జరిగింది వారికి ట్రస్ట్ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్లు టి వెంకట్ సాయి నేత్ర , ఎస్ నిఖిత, టి సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్, మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి శుభాకాంక్షల వెల్లువ





తెలంగాణ పత్రిక జనవరి 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పాలేరు నియోజకవర్గ పర్యటన నిమిత్తం ఆదివారం హెలికాప్టర్‌లో విచ్చేసిన మంత్రికి ఐడీవోసీలోని హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్ సాదర స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులతో పాటు పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడంతో హెలిపాడ్ పరిసరాలు సందడిగా మారాయి.

# పదేళ్లలో పేదోడికి గూడు ఇవ్వని దౌర్భాగ్య ప్రభుత్వం!

- బొమ్మలు చూపి మోసం చేసిన గత పాలకులకు గుణపాఠం తప్పదు
- ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు..
- ప్రతి అర్హుడికీ సొంతింటి కల నిజం చేస్తాం
- ఏదులాపురంలో రూ. 1.07 కోట్ల పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

తెలంగాణ పత్రిక జనవరి 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం : గడిచిన పదేళ్లలో పేదవాడికి ఒక ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం గత ప్రభుత్వానికి లేదు. ఆత్మగౌరవంతో పేదవాడు తలదాచుకునే నీడ ఇవ్వకుండా పదేళ్లూ బొమ్మలు చూపి కాలక్షేపం చేశారు. కానీ మన ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే రూ. 22,500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్యటించి సుమారు రూ. 1.07 కోట్ల వ్యయంతో పలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు చేశారు.

**మాట ఇస్తే వెనక్కి తగ్గేది లేదు**

గత ప్రభుత్వంలాగా అబద్ధపు హామీలతో ప్రజలను వంచించే రకం ఈ ప్రజా ప్రభుత్వనిది కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 560 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. ఏప్రిల్‌లో రెండో విడత ఇస్తాం. మొత్తం ఇంకా మూడు విడతలుగా అర్హులైన ప్రతి పేదవాడికీ పక్కా ఇల్లు కట్టించి తీరుతాం. ఇది మీ శీనన్న మాట అని భరోసా ఇచ్చారు. ఏదులాపురం అభివృద్ధికి గడిచిన రెండేళ్లలోనే సుమారు రూ. 70 కోట్లు ఖర్చు చేశామని మిగిలిన సమస్యలను కూడా మీ ఇంటి పెద్ద కొడుకుగా నేనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.సంక్షేమంలో సరికొత్త అధ్యాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలా చూస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని బువ్వ పెట్టి ఇబ్బంది పెడితే, మన ప్రభుత్వం మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, పాత కార్డుల్లో కొత్త పేర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేశామని వివరించారు.అభివృద్ధికి చిరునామా ఏదులాపురం టెంపుల్ సిటీలో రూ. 35 లక్షలు, చిన్నతండాలో రూ. 22 లక్షలు, సూర్యనగర్‌లో రూ. 25 లక్షలు, 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో రూ. 25 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీల్లో పర్యటిస్తున్న సమయంలో మహిళలు తనను ఆపి సమస్యలు వివరించారని వారి కోరిక మేరకు మిగిలిపోయిన ప్రతి రోడ్డును, డ్రైన్‌ను పూర్తి చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.హైటెన్షన్ లైన్ల తొలగింపు వంటి సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ప్రజల దీవెనలే మా బలం,ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉండాలని మంత్రి కోరారు. రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం అభ్యర్థుల పట్ల ఇదే ప్రేమ, అభిమానాలు చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, హరినాథ్ బాబు, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజరిక వ్యవస్థలకు, భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది

- సిపిఐ జిల్లా కార్యదర్శి జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 04 తెలంగాణ పత్రిక.

ఈ నెల 18న ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రతి ఇంటికి ఒక మనిషి ప్రతి ఊరికి ఒక బండి మాట్లాడుకుని కార్మిక వర్గం కష్టజీవులు చలో ఖమ్మం కార్యక్రమానికి రావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభ వాల్ పోస్టర్స్ ను ఈరోజు శంషాబాద్ మండలం కేంద్రంలోని జిల్లా కార్యాలయం ఆవరణలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఖమ్మం పట్టణంలో జనవరి 18న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.



భారతదేశంలో సిపిఐ ఏర్పడిన తర్వాత రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని ఆయన అన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసి నిజం సర్కారులకులదోసి ప్రజాస్వామ్య పరిపాలన కోసం అశువులు బాపిన వీరులు ఎందరో కమ్యూనిస్టులే అని ఆయన తెలిపారు బాంచను దొర నీ కాళ్లు మొక్కుతా అని పిలిచే కాలము నుండి తలెత్తుకొని తిరిగే కాలం వైపు సమాజం నడిచింది అంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితమే అని ఆయన అన్నారు. జాతీయ ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక వర్గ పోరాటాలకు ప్రజా పోరాటాలకు సిపిఐ పార్టీ నాయకత్వం వహించి నిర్వహించిందని అన్నారు. పోస్టర్స్ విడుదల కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు టి రామకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి పల్నాటి యాదయ్య భారతరాజు నరసింహ మండల కార్యదర్శి కే చంద్ యాదవ్ కందుకూరు మండల కార్యదర్శి రాజు. జిల్లా సమితి సభ్యులు సక్రు నాయక్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్ కొండల్ జెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని దుండిగల్‌కు మార్చండి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 4:

సూరారం చౌరస్తాలో అద్దె భవనంలో కొనసాగుతున్న కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని దుండిగల్‌కు మార్చాలని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు వినతి చేశారు. దుండిగల్ మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సూరారం చౌరస్తాలోని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ప్రతిరోజూ అనేక మంది ప్రజలు రాకపోకలు సాగించడంతో తీవ్ర ట్రాఫిక్ రద్దీ



ఏర్పడుతోందని తెలిపారు. వాహనాల పార్కింగ్‌కు తగిన సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కార్యాలయం చిన్న స్థలంలో ఉండటం వల్ల వేచి ఉండేందుకు కూడా సరైన సౌకర్యాలు లేవని పేర్కొన్నారు. దుండిగల్ మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న భవనానికి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలిస్తే ట్రాఫిక్ సమస్య తగ్గడంతో పాటు విశాలమైన పార్కింగ్ సదుపాయం లభిస్తుందని తెలిపారు. అంతేకాక అన్ని ప్రభుత్వ సేవలు ఒకేచోట అందే విధంగా ఇంటిగ్రేటెడ్ కార్యాలయ సముదాయం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. దీని పై స్పందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచుల ఉప-సర్పంచుల సన్మాన కార్యక్రమం

- ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్
- మాజీ మంత్రి జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ చంద్రశేఖర్

జహీరాబాద్ ప్రతినిధి జనవరి 4(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ నియోజకవర్గం న్యాలకల్ మండలం ముంగి చౌరస్తా ఎస్ఆర్కె ఫంక్షన్ హాల్‌లో జరిగిన నూతన సర్పంచుల సన్మాన సభలో మాజీ మంత్రివర్యులు డా ఏ చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు మరియు అన్ని విధాలుగా అన్ని సంక్షేమా పథకాలను మీ గ్రామాలలో ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా అందరికి అందించే బాధ్యత నేను



తీసుకొంటాను ఎవరు అధైర్యపడవద్దు ఎవరికీ బయపడవలసిన అవసరం లేదు ఏ చిన్న సమస్య ఎదురైన నాకు తెలిసిన వెంటనే మీ ముందు ఉంటాను అని వారు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మెన్ రామలింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాక్సూద్ అహ్మద్ నరసింహా రెడ్డి జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండేం నర్సింలు మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి ఏ.యం.సి వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ సామెల్ కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ పిఏసిఎస్ ఛైర్మెన్ సిద్దిలింగయ్య స్వామి మాజీ ఎంపీటీసీ అశోక్ రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు రాంమోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు హెగ్గేల్లి రాములు శుక్లవర్ధన్ రెడ్డి జేజే జావీద్ ఖాజా మొయిజ్ గారు,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల భద్రతకు భరోసా - వృద్ధాశ్రమంలో ఇనుప పెట్టెల పంపిణీ

దేవరుప్పుల, జనవరి 4 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలం సీతారాంపురంలో ఉన్న వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధుల అవసరాలను గుర్తించి, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ సహకారంతో, ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విలువైన వస్తువులు భద్రపరచుకునేందుకు ఉపయోగపడే ఇనుప పెట్టెలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న సుమారు 15 మంది వృద్ధులకు తమ విలువైన పత్రాలు, డబ్బు, ఇతర అవసరమైన వస్తువులను సురక్షితంగా దాచుకునేందుకు సరైన పెట్టెలు లేవని తెలిసిన వెంటనే, ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు పెదపూడి ప్రసన్న కుమార్ ఈ విషయాన్ని మహాత్మ హెల్పింగ్



హాండ్స్ అధ్యక్షులు గంట రవీందర్ దృష్టికి తీసుకెళ్లారు. అడిగిన వెంటనే స్పందించిన గంట రవీందర్ తన సొంత ఖర్చులతో ఇనుప పెట్టెలను ఏర్పాటు చేసి వృద్ధాశ్రమానికి పంపించారు. ఆయన సేవా భావానికి గుర్తుగా ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సభ్యులు వృద్ధాశ్రమానికి చేరుకొని పెట్టెలను వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు పెదపూడి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ తన గురువు గారైన గంట రవీందర్ సేవా ప్రేరణతోనే ఫ్రెండ్లీ కేర్ ఏర్పాటు చేశామన్నారు. ఆయన మానవత్వం సేవా తత్వమే మా సంస్థకు మార్గదర్శక మన్నారు. వృద్ధుల భద్రత కోసం చేసిన ఈ సహాయం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. వృద్ధులు కూడా ఈ సందర్భంగా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, తమ అవసరాన్ని ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సిపి.ఐ (ఎం.-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా)పార్టీ ఆధ్వర్యంలో డ్రోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం

- వెనెజు వెలా పై అమెరికా భీకరమైన దాడులను, ఖండిస్తూ సిపి.ఐ (ఎం.-ఎల్) నిరసన

తెలంగాణ పత్రిక: జనవరి 4. బోధన్ మండలం:

బోధన్ పట్టణంలో ఆదివారం రోజు పోస్ట్ ఆఫీస్ వద్ద సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా)పార్టీ ఆధ్వర్యంలో వెనెజు వెలా పై అమెరికా భీకరమైన దాడులను చేసి, భయానక వాతావరణాన్ని కల్పించడాన్ని నిరసిస్తూ సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా)పార్టీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మని దగ్దం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దు హాంకారంతో ఒక నియంత లాగా వెనెజు వెలా పై దాడులకు పాల్పడడమే కాకా ఆ దేశ అధ్యక్షుడు



నికోలస్ మధురో అతని సతీమణి సిరియా పోరెఎస్ ను ఆయన బెడ్ రూమ్ నుండి ఈడ్చుకెళ్లి నిర్బంధించడం దుర్మార్గమైన చర్యాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రపంచంలోనే అత్యధికంగా వెనెజు వెలా లో 303 బిలియన్ వ్యారేళ్లకు పైగా చమురు నిక్షేపాలు ఉన్నాయని, ప్రపంచవ్యాప్తంగా చమరు నిక్షేపాల్లో ఇది ఐదవ వంతు అని అట్టి చమురు నిక్షేపాల పైన ఆధిపత్యం కోసమే ఈ దాడులను కొనసాగిస్తుందని, ఇలాంటి దాడుల మూలంగా మనలాంటి పేద దేశాలకు దాని ప్రభావంతో



ఆయిల్ ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలు పెరిగి పేద ప్రజలపై భారం పడే అవకాశాలు ఉన్నాయని అందుకే ఈ యుద్ధాలను వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి. సాయిలు,సిహెచ్. రమేష్, ఇర్షాద్, బాబుమియా, బి.భూషణ్ గౌడ్,బుడ్డన్న పోశెట్టి, ఎస్కే గుళ్ళు దాదా, ఎస్ కే షకీల్, జి. పీరయ్య, టి. రమేష్, ఎన్.శంకర్, సాయిలు, వాయిద్, ఎం.శంకర్, బీర్కూర్ రాములు, సయ్యద్ ఖాదర్, గౌడే సాయిలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి సహకారం

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

తెలంగాణ పత్రిక కల్వకుర్తి నియోజకవర్గం

తలకొండపల్లి మండలం బస్సులపల్లి తాండలో సేవాలాల్ మహారాజ్, హనుమాన్, తుల్జా భవాని మరియు లింగబసవేశ్వర స్వామి దేవాలయాలకు గడప ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. నిర్మాణంలో ఉన్న దేవాలయాలకు తన వంతు సహాయంగా స్లాబు నిర్మాణానికి స్టీల్ అందిస్తానని అన్నారు. బస్సులపల్లి తండా వాసులు మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయాల అభివృద్ధికి తమ వంతుగా అంచనా ఎనిమిది లక్షల వ్యాయామంతో స్లాబు నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని అనడంతో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాత్లవత్ విజయదాస్ నాయక్, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్,ఆలయ కమిటీ చైర్మన్ దాస్ నాయక్, ప్రెసిడెంట్ కిషన్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, వస్య నాయక్, జనరల్ సెక్రటర్ యాదగిరి, జాయింట్ సెక్రటరీ రమేష్, బాలకృష్ణ, ట్రెసరర్ రవి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ బాలు నాయక్, బధ్య నాయక్, అడ్వైసర్ దేవ్యా నాయక్,రాజేష్ నాయక్ లతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంభీరావుపేట సర్పంచ్ మల్లుగారి పద్మా నర్సగౌడ్ లకు ఘన సన్మానం

- విభిన్న సేవ రంగాలలో రాణిస్తున్న మల్లు గారి కుటుంబం
- మల్లుగారి సేవా కార్యక్రమాలు చూసి బీసీ నాయకుడిగా గర్వపడుతున్న
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 4

అనేక మంచి సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నన పొందుతున్న మల్లు గారు నర్సా గౌడ్ కుటుంబాన్ని చూసి బీసీ నాయకునిగా గర్వపడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు ఆదివారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలో గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా రికార్డు మెజారిటీ తో గెలిచిన మల్లు గారి పద్మ నర్సాగౌడ్లను రాజన్న జిల్లా బీసీ సంక్షేమ సంఘం పక్షాన శాల్వాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ గంభీరావుపేట ప్రజలు మద్యం కు డబ్బులకు ప్రలోభ పడకుండా లొంగకుండా నిజాయితీగా ఓటు వేసి సర్పంచ్ గా మల్లుగారి



పద్మ నర్సాగౌడ్ లను గెలిపించినందుకు ఇక్కడి ప్రజలకు పర్శ హన్మాండ్లు ధన్యవాదాలు తెలిపారు,మల్లు గారి నర్సాగౌడ్ ఆధ్యాత్మిక రంగంలో ప్రజాసేవలో వృద్ధుల అనాధాశ్రమం వంటి విభిన్న రంగాలలో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నన పొందుతున్నారని వీరిని సన్మానించడం హర్షణీయం అని పర్శ హన్మాండ్లు అన్నారు, ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటే భవిష్యత్తులో తప్పకుండా ఒకే వేదిక లేదా ఒకే పార్టీలో కలిసి పనిచేస్తామని పర్శ హన్మాండ్లు అన్నారు ఈ సందర్భంగా మల్లు గారి నర్సాగౌడ్ మాట్లాడుతూ బీసీ బిడ్డగా రాష్ట్రంలోనే అత్యధికమైనటువంటి మెజార్టీ నిజాయితీ ఓట్లతో గెలిచిన సందర్భంగా పర్శ హన్మాండ్లు అభినందించి సన్మానం చేసినందుకు హృదయపూర్వక మైనటువంటి ధన్యవాదాలు అన్నారు దశాబ్దాల కాలం నుండి బీసీ సంక్షేమం పట్ల బీసీల హక్కుల కొరకు నాయకత్వం వహిస్తూ ఈ ప్రాంతంలో బీసీల ఎదుగుదలకు సహకారాన్ని కచ్చితంగా అందిస్తూ బీసీ బిడ్డలకు అండదండ గా ఉంటున్న బీసీ ఉద్యమ నేత పర్శ హన్మాండ్లు అన్నారు ,భవిష్యత్ లో బీసీ హక్కుల కోసం కలిసి పోరాటం చేస్తామని నర్సాగౌడ్ అన్నారు, ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షుడు కంచర్ల రాజు ,నాయకులు అక్కపెల్లి బాలయ్య, దేశెట్టి రాజశేఖర్ ,యువ నాయకులు నల్ల శ్రీకాంత్ ,గంభీరావుపేట బీసీ యువజన సంఘం అధ్యక్షులు ఎలక రాజు ,సందీప్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు

# చౌదరిగుడలో నీటి పైప్ లైన్ లకు మరమ్మతులు .

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 04 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం చౌదరిగుడ గ్రామంలో గత కొన్ని రోజులుగా గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్ లోకి వెళ్లే ప్రధాన పైప్లైన్ అక్కడక్కడ పగిలిపోయి నీరు మొత్తం రోడ్లపై పారు తుండగా అది గమనించిన నాయకులు చౌదరిగుడకు కొద్ది దూరంలో ఉన్న బోరు వద్ద నుండి చౌదరిగుడ గ్రామంలో ఉన్న ట్యాంక్ వరకు నూతన పైప్ లైన్ వేసి మరమ్మతులు చేయించారు. ఈ మరమ్మత్తుల అనంతరం చౌదరిగుడా గ్రామంలో నీటి కష్టాలు తీరనున్నాయి. సందర్భంగా చౌదరి గూడ ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ చౌదరిగుడ గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తానని గ్రామంలో ఉన్న మరి కొన్ని సమస్యలను త్వరలోనే పరిష్కార దిశగా ముందుకు వెళ్తానని సందర్భంగా ఉపసర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్ తెలియజేశారు.

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

- మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి జనవరి 4

రోడ్డు భద్రతా మాసంలో భాగంగా కోహిర్ మండలం దిగ్వాల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రమాద కారణాలు ముఖ్యమైన రోడ్డు భద్రతా చర్యలు ట్రాఫిక్ నియమాలను పాటించడం యొక్క ప్రాముఖ్యతలను జహీరాబాద్ మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య డెక్కన్ టోల్ ప్లాజా సేఫ్టీ మేనేజర్ నాగరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

- గర్విపల్లి సర్పంచ్ కేతావత్ కళ్యాణ్ నాయక్



తెలంగాణ పత్రిక కల్వకుర్తి నియోజకవర్గం

తలకొండపల్లి మండలం గర్విపల్లి గ్రామ పంచాయతీకి చెందిన రైతు కృష్ణయ్యకు చెందిన ఆవు ప్రమాదవశాత్తు బుడదలో పడిపోయి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ సర్పంచ్ కేతావత్ కళ్యాణ్ తక్షణ సహాయం క్రింద 5 వేల రూపాయలను రైతు దంపతులకు సహాయం చేశారు. గర్విపల్లి గ్రామ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారికి ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకునేందుకు ధనవంతు కృషి చేస్తానని గ్రామ యువ సర్పంచ్ కేతవాత్ కళ్యాణ్ అన్నారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి..

- కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



తెలంగాణ పత్రిక కల్వకుర్తి ప్రతినిధి

కడ్తాల్ మండల గానుగుమర్ల తండా గ్రామపంచాయతీ కి చెందిన శ్రీను మమత కడ్తాల్ మండల కేంద్రంలో మన్విత లేడీస్ కార్నర్ షాప్ ఓపెనింగ్ చేయడం జరిగింది.ముఖ్య అతిథిగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈసందర్భంగా మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగడం ఎంతో గొప్ప విషయమని, స్వయంకృషితో ఎదగాలని దృఢ నిశ్చయంతో, లేడీస్ కార్నర్ ప్రారంభోత్సవం చేయడం జరిగిందని,వ్యాపారం లాభాలతో ముందుకు వెళ్లాలని,శ్రీను మమత దంపతులను దశరథ్ నాయక్ శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్ ప్రియా రమేష్ నాయక్, శ్రీను నాయక్, నాయకులు బాబా, కుట్యా సక్రు, హరి, గోపి, జగన్, రమేష్, పవన్, నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రమాదమని తెలిసిన నిర్లక్ష్యపు వ్యవహారి.



రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 04 తెలంగాణ పత్రిక.

జాతీయ రహదారి పై తరచు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ నిర్లక్ష్యపు వ్యవహారి. అతివేగంగా వస్తున్న వాహనాలు అదుపు చేయలేక రోడ్డు దాటుతున్న వ్యక్తులను ఢీకొనడంతో తరచూ ప్రమాదంలో అనేకమంది మృతి చెందుతూ ఉన్న విషయాలు మనం చూస్తూనే ఉన్నాం. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల వద్ద జాతీయ రహదారి పై ఓ మహిళ అతివేగంగా వస్తున్న వాహనాలను లెక్కచేయకుండ రోడ్డు దాటింది. పాలమాకుల వద్ద తరచు ప్రమాదాలు జరిగి అనేకమంది మృతి చెందినప్పటికీ అధికారులు మాత్రం తగు జాగ్రత్తలు తీసుకోకుండా వ్యవహరిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ జాతీయ రహదారిపై ఇష్టం వచ్చినట్లు రోడ్డు దాటు తుండడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారిపై అతివేగంగా వస్తున్న వాహనాలను అదుపు చేసుకోలేక రోడ్డు దాటుతున్న వ్యక్తులను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు దాటకుండ రోడ్డు మధ్యలో గ్రిల్ పెట్టినట్లయితే ప్రమాదాలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చు.

## కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 4:



మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, యువజన విభాగం అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తన పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కేటీఆర్‌కు పూలబొకే అందజేయగా,కేటీఆర్ శాలువా తో సత్కరించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతం కోసం, యువజన విభాగం పాత్ర, ఎంతో కీలకమన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేయడంలో యువజన విభాగం కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సబితారెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 4:

మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, యువజన విభాగం అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టిన రోజు సందర్భంగా (ఐహెచ్ఆర్ఎల్ఎస్ సీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సబితారెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితారెడ్డి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు పూలబొకే అందజేసి, రాజకీయంగా మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. యువజన విభాగం ద్వారా పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో త్యాగాలు చేశారని, ఎమ్మెల్సీగా ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినందుకు సబితారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

– తర్నికల్ సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి

తెలంగాణ పత్రిక కల్వకుర్తి నియోజకవర్గం



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరామ్ నగర్ గ్రామంలో లక్ష్మమ్మ మృతి చెందడంతో ఇట్టి విషయం తెలుసు కున్న తర్నికల్ గ్రామ సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మీ పవన్ కుమార్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు, గ్రామంలో ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలకు ముందుం టారని సర్పంచ్ తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు గ్రామ ఉపసర్పంచ్ భాస్కర్ ఆర్థిక సాయం అందించారు. కొండ్ల నారాయణ, గంగాపురం రాజు, తిరుపతయ్య, లింగయ్య, ఆంద్రె రవి,రవీందర్ ,రామస్వామి, గుండ్ల నరసింహ, అర్జునయ్య, బుచ్చయ్య, శీను గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేరుకే సత్యం కానీ పలికేది మాత్రం అసత్యం

– బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి
– చొప్పదండి ఎమ్మెల్యే సత్యం పై ఫైర్ ఐన సుంకే

కరీంనగర్ టౌన్, జనవరి 4 (తెలంగాణ పత్రిక)

కేంద్రంలోని తారక హోటల్ లో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిధులు మంజూరు చేయడం శుభ పరిణామమని అన్నారు. పవన్ కళ్యాణ్ కుటుంబానికి ఆంజనేయ స్వామి కుటుంబ దైవమని, అటువంటి పవిత్ర దేవాలయానికి నిధులు మంజూరు చేయడం భక్తులందరికీ ఆనందాన్ని కలిగించే అంశమని పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరుతో తెలంగాణ ప్రభుత్వంలో కూడా చలనం వచ్చిందని వ్యాఖ్యా నించారు. కొండగట్టు అభివృద్ధి విషయంలో అబద్ధాల తో ప్రజలను మభ్యపెడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొండగట్టు దేవాలయానికి ఒక్క రూపాయి నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చేసిన వ్యాఖ్యకు మేడిపల్లి సత్యం కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు.శాసనమండలి సాక్షిగా గత ప్రభుత్వం 100 కోట్లు నిధులు కేటాయించిందని మంత్రి కొండా సురేఖ చెప్పింది. మీ ప్రభుత్వ మంత్రి చెప్పింది నిజమా అబద్ధమా దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలని సవాలు విసిరారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో



జరిగిన అభివృద్ధిని తన ఖాతాలో వేసుకుంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అనవసరమైన,అర్థంలేని మాటలు మానేసి ప్రజల అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యేకు సూచించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా తను ఉన్న సమయంలో ఎంత అభివృద్ధి చేశారో ఎన్నో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి కొండగట్టుకు చేసిన అభివృద్ధిని గణాంకాలతో పాటు అభివృద్ధి చేసిన చిత్రపటాలతో సహా మీడియా ద్వారా ప్రజలకు వివరించారు. 1.25 కోట్ల రూపాయలు వెచ్చించి కొత్త కోనేరు నిర్మాణం. రెండున్నర కోట్ల రూపాయల తో మెట్ల దారి సుందరీకరణ, యాభై లక్షల రూపాయలతో రామస్తుపనిర్మానం రెండున్నర కోట్ల రూపాయలతో దీక్ష విరమణ మండపం,50 లక్షల రూపాయలతో కళ్యాణ కట్ట ముందు సిసి ఫ్లోరింగ్ 30 లక్షల తో గుడి ముందు భాగంలో చదును, కొత్తగా ఈవో కార్యాలయ నిర్మాణం రూ.2.55 కోట్లు దేవాలయం పక్కన భక్తులకు షెడ్డు నిర్మాణం 50 లక్షల రూపాయలు శాశ్వత మంచినీటి పరిష్కారం కై ఎస్ వి సి పరిధిలోని రామప్ప నుండి ప్రత్యేక పైప్ లైన్ గుట్ట కింద సంపు నుండి పైకి పైప్ లైన్ రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు రూ.7 కోట్ల రూపాయలు గుట్ట కింద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం రూ. కోటి బేతాళ ఆలయం వద్ద ఫ్లోరింగ్ రూ20 లక్షలు రూపాయలు. 15 లక్షలతో భక్తుల క్యూ లైన్, వరద కాలువ నుండి సంతలోళ్లలో దిగి పంపు హౌస్ ఏర్పాటు నీటి పంపింగ్ రూ.13.50 కోట్ల ఇలావందల కోట్ల రూపాయలు వెచ్చించి కొండగట్టు అభివృద్ధిచేశామని ఇవన్నీ కళ్ళకు కనపడటం లేదా అంటూ మండిపడ్డారు. మీ నాయకులతో కలసి వెళ్ళి చూడు అని హితవు పలికారు. మా ప్రభుత్వ హయాంలోనే 680 ఎకరాల వందల కోట్ల విలువైన భూమిని కొండగట్టు దేవాలయానికి కేటాయించిన విషయం గుర్తు చేశారు. ఒక ఎమ్మెల్యే గా మాట్లడటం లేదని ఒక రౌడీ లాగా ప్రవర్తిస్తున్నావని మండి పడ్డారు. అదేవిధంగా ఇటవల అటవీ శాఖ అధికారులు దేవాలయానికి సంబంధించిన భూమి మాది అని గుర్తింపు లు వేసి వెళ్ళారని ఆలయానికి సంబంధించి ఒక ఇంచు భూమి కూడా ఎవరు లాక్కోవడానికి ప్రయత్నించిన ఊరుకునేది లేదని ఎంత దూరం ఐనా వెళ్తామని భక్తులతో కలసి అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గంట్ల వెంకటరెడ్డి ,సాగి మహిపాల్ రావు, ఆకుల మధుసూదన్, చీకట్ల రాజశేఖర్, పూడూరు మల్లేశం, విజయేందర్ రెడ్డి, ఉప్పల గంగన్న, నాగ శేఖర్, ఫైండ్ల శ్రీనివాస్, రామిడి సురేందర్, మామిడి తిరుపతి, తోట మురళి, శనిగరపు అనిల్, జగన్, గుడిసె తిరుపతి, చిరుత అంజయ్య, మిల్కుల తిరుపతి, మహేందర్, జనగం శ్రీనివాస్, తిరుపతిరెడ్డి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 6న జిల్లాకు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ పర్యటన

సంగారెడ్డిజనవరి 04(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌తో పాటు కమిషన్ సభ్యులు ఈ నెల 6న సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. జనవరి 6న ఉదయం హైదరాబాద్ నుండి బయలుదేరి, ఉదయం 10.30 గంటలకు కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామానికి చేరుకుని బ్యాగరి రాములుకు నష్టపరిహారాన్ని పంపిణీచేస్తారనీ, అనంతరం ఉదయం 11.00 గంటలకు జహీరాబాద్ మండలం రంజోల్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్



కళాశాలను సందర్శిస్తారని తెలిపారు. తదుపరి సంగారెడ్డి కలెక్టరేట్‌కు చేరుకుని, మధ్యాహ్నం 2.00 గంటలకు జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తారని, సమావేశంలో భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, ఎస్సీఎస్టీలకు సంబంధించిన ఆర్ఓఆర్ అమలు, బ్యాక్లాగ్ ఖాళీలు తదితర అంశాలపై సమీక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, డీసీఓలు, ఆర్సీఓలు, సంగారెడ్డి మరియు జహీరాబాద్ మునిసిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ /పబ్లిక్ ప్రాసిక్యూటర్ తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

# సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి సహకారం

– ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

తెలంగాణ పత్రిక కల్వకుర్తి నియోజకవర్గం

తలకొండపల్లి మండలం బస్సులపల్లి తాండలో సేవాలాల్ మహారాజ్, హనుమాన్, తుల్జా భవాని మరియు లింగబసవేశ్వర స్వామి దేవాలయాలకు గడప ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. నిర్మాణంలో ఉన్న దేవాలయాలకు తన వంతు సహాయంగా స్లాబు నిర్మాణానికి స్టీల్ అందిస్తానని అన్నారు. బస్సులపల్లి తండా వాసులు మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్



చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయాల అభివృద్ధికి తమ వంతుగా అంచనా ఎనిమిది లక్షల వ్యాయామంతో స్లాబు నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని అనడంతో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాత్లవత్ విజయదాస్ నాయక్, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్,ఆలయ కమిటీ చైర్మన్ దాస్ నాయక్,



ప్రెసిడెంట్ కిషన్ నాయక్,వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, వస్య నాయక్, జనరల్ సెక్రటర్ యాదగిరి, జాయింట్ సెక్రటరీ రమేష్, బాలకృష్ణ, ట్రెసరర్ రవి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ బాలు నాయక్, బధ్య నాయక్, అడ్వైసర్ దేవ్యా నాయక్,రాజేష్ నాయక్ లతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెనిజులా పై అమెరికా దాడి అప్రజాస్వామికం ఉమా మహేష్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 4 :

బొలివేరియన్ రిపబ్లిక్ ఆఫ్ వెనిజులా దేశం పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సార్వభౌమాధికార నియమాలను ఉల్లంఘిస్తూ వైమానిక దాడులు నిర్వహించడం, వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మధురోతో పాటు ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను చట్టవిరుద్ధంగా అరెస్టు చేయడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండించింది. ఈ అరెస్టులకు నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట ఔట్‌పోస్ట్ సమీపంలో ట్రంప్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్ మాట్లాడుతూ మూడో ప్రపంచ దేశమైన వెనిజులాపై అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను తీవ్రంగా ఖండించారు. ప్రజలచే ప్రజాస్వామ్యంగా ఎన్నికైన దేశాధ్యక్షుడిపై, ఆయన కుటుంబంపై బెదిరింపులు, అరెస్టులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు, మానవ హక్కులకు, ఐక్యరాజ్య సమితి నియమ నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. వెనిజులా ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే లక్ష్యంతో రాజకీయ, న్యాయ, సైనిక మార్గాల్లో అమెరికా దాడులు సాగిస్తున్నదని విమర్శించారు. ప్రపంచంలో అత్యధిక చమురు నిక్షేపాలు కలిగిన వెనిజులా సహజ వనరులపై ఆధిపత్యం సాధించాలనే ఉద్దేశంతోనే ఈ దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇవి అధ్యక్షుడు మధురోపై జరిగిన వ్యక్తిగత దాడులు మాత్రమే కాకుండా, మొత్తం



వెనిజులా ప్రజల స్వాతంత్ర్యంపై జరిగిన దాడులని అన్నారు. ఇలాంటి చర్యలు వెనిజులా ప్రజల పోరాట సంకల్పాన్ని బలహీనపరచలేవని స్పష్టం చేశారు. అంతర్జాతీయ సమాజం ఈ అరెస్టులను ఖండించాలని, వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి సహాదేవ్ రెడ్డి, నాయకులు రవీ, సామెల్, నారాయణ, యాదగిరి, సైదులు, వెంకన్న, యాకయ్య, ఆశప్ప, రాములు, రమేష్, సత్తయ్య, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# అడవి 'గుండె'లో ఇసుక మాఫియా చిచ్చు

- ఖాకీల నిఘా ఉన్నా.. ఖజానా ఖాళీ అవుతున్నా.. ఎంఆర్ఓ, ఎస్పైలు ఎక్కడ?

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 4 :





అది ఒక పులుల సంరక్షణ కేంద్రం.. నిశ్శబ్దంగా ఉండాల్సిన అడవిలో ఇప్పుడు ట్రాక్టర్ల ఇంజన్ల మోత మార్మోగుతోంది. వన్యప్రాణుల ఆవాసాలను ఇసుక మాఫియా తవ్వేస్తోంది. జన్నారం 'ఎకో సెన్సిటివ్ జోన్'లో అక్రమార్కులు సాగిస్తున్న దందాపై అటవీశాఖ అధికారులు ఉక్కుపాదం మోపినప్పటికీ, స్థానిక పౌర యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

మెరుపు దాడి.. సీజ్ అయిన ట్రాక్టర్లు

శనివారం మధ్యాహ్నం ఇందన్పల్లి అటవీ ప్రాంతంలో సాగుతున్న అక్రమ రవాణాపై పక్కా సమాచారంతో జన్నారం ఎఫ్.ఆర్.ఓ లక్ష్మీనారాయణ బృందం విరుచుకుపడింది. అటవీ మార్గాల్లో మాటు వేసి, నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎఫ్.ఎస్.ఓలు రవి, హన్మంతరావు మరియు సిబ్బంది ప్రాణాల కు తెగించి ఈ ఆపరేషన్ నిర్వహించారు. వ్యవస్థల మధ్య సమన్వయం ఏది? ప్రజల సూటి ప్రశ్న ఫారెస్ట్ అధికారులు ఒకవైపు అడవిని కాపాడేందుకు యుద్ధం చేస్తుంటే, మరోవైపు మండల యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నెంబర్ ప్లేట్లు లేవు.. లైసెన్సులు లేవు: పట్టుబడిన ట్రాక్టర్లకు కనీసం రిజిస్ట్రేషన్ నెంబర్లు లేకపోవడం మాఫియా తెగింపునకు నిదర్శనం. రోడ్లపై యథేచ్ఛగా తిరుగుతున్నా ఎస్పై ఎందుకు ఆపడం లేదు? లైసెన్స్ లేని ఇటుక బట్టీలు: మండలంలో అనుమతులు లేని ఇటుక బట్టీలు అటవీ సంపదను మింగేస్తున్నాయి. వీటి పై చర్యలు తీసుకోవాల్సిన ఎం.ఆర్.ఓ ఎందుకు మౌనం వహిస్తున్నారు? "అడవిని నమ్ముకున్న జంతువుల ప్రాణాలు ముఖ్యం కాదా? కేవలం ఫారెస్ట్ అధికారులు పట్టుకుంటే సరిపోతుందా? పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఈ అక్రమాలు కనిపించడం లేదా?" అని స్థానిక నాయకులు గజమెత్తుతున్నారు. అధికారులు వర్సెస్ అక్రమార్కులు అక్రమ తవ్వకాలు జరిపితే ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని, వేటగాళ్ల పై, స్మగ్లర్లపై తమ నిఘా ఎప్పుడూ ఉంటుందని ఎఫ్.ఆర్.ఓ హెచ్చరించారు. అటవీ సంపదను కాపాడటం కేవలం ఒక శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. అటవీ శాఖ కష్టపడుతున్నా, మిగిలిన శాఖల సహాయ నిరాకరణ మాఫియాకు వరంగా మారుతోందనేది అక్షర సత్యం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, జన్నారం మండలంలోని అక్రమ ఇసుక, ఇటుక బట్టీల దందా పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జమ్మికుంట వాసవి క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం

- సేవ చేయడంలో వాసవి క్లబ్ వైశ్యులు ఎప్పుడు ముందుంటారు.
- నిరుపేద వైశ్యులకు అండగా వాసవి క్లబ్.
- రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తాం.

హుజురాబాద్ జనవరి 04 (తెలంగాణ పత్రిక)



వాసవి క్లబ్ జమ్మికుంట 2026 వ సంవత్సరానికి గాను ఆదివారం రోజున సువర్ణ ఫంక్షన్ హాల్లో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగినది. ఈ సందర్భంగా వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్ ప్రధాన కార్యదర్శి రేణికుంట రాజు ఆర్థిక కార్యదర్శి అయితు శ్రీనివాస్ రచయిత ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందుల కిషోర్ ,రీజన్ ఇంచార్జ్ పవిత్ర శ్రీనివాస్, గవర్నర్ బాలమోహన్ ,వైస్ గవర్నర్ తంగళ్ళపల్లి రాజ భాస్కర్, క్యాబినెట్ ట్రెజరర్ కుంకుముట్టి వెంకటేశ్వర్లు, ఐపిసి గంప సురేందర్, ఆర్ సి రామిడి శ్రీనివాస్, జిల్లా బాధ్యులు ఆకినపల్లి శ్రీనివాస్, అయిత సుధాకర్, గందెప్రవీణ్ కుమార్ ,రావికంటి మధు, రావికంటి నీలకంఠం, వ్యాంసాని రమేష్ ,సుద్దాల శ్రీనివాసు , లెంకలపల్లి శరత్, జెడ్ సి అయితు రమేష్, అఖిలాండం ,వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పవిత్రం శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజ సేవలో వైశ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కులమతాలకు అతీతంగా నిరుపేదలకు సేవ చేయడంలో వైశ్యులు ఎప్పుడు ముందంజలో ఉంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నూతన కమిటీ గా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ సేవలను పారదర్శకంగా నిర్వహించాలని వారికి సూచించారు. వాసవి క్లబ్ అధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా అందించడానికి కార్యక్రమాలు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశాన్ని కల్పించిన వాసవి క్లబ్ కుటుంబ సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆన్నారు. మాకు అప్పగించిన బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తామని వాసవి క్లబ్ సేవలను పదిమందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ప్రపంచ ఆధిపత్య దాహానికి మరో ఉదాహరణ- వెనిజులా అధ్యక్ష దంపతుల అక్రమ అరెస్ట్

- వెనిజులా సార్వభౌమత్వంపై ప్రజాస్వామ్య ముసుగులో ప్రత్యక్ష దాడి......
- ప్రపంచ ఆధిపత్యాల రాజకీయాల మరో రూపం......
- ఏఐఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల.రాగసుధ.....

నర్సంపేట జనవరి 04 తెలంగాణ పత్రిక



వెనిజులా దేశ అధ్యక్షుడు మధురోని అరెస్టు చేయడాన్ని, వెనుజులాపై యునైటెడ్ స్టేట్స్ యొక్క సైనిక దూకుడు బెదిరింపులను అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఏఐఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. ఈ సందర్భంగా వంగల.రాగసుధ మాట్లాడుతూ,వెనిజులా అధ్యక్షుడు మధురో దంపతుల పై అమెరికా అక్రమ చర్యలు ఖండించాలని, ప్రపంచాన్ని తన ఆధిపత్యంలో ఉంచుకోవాలనే లక్ష్యంతో అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్యవాద విదేశీ విధానం మరోసారి బహిరంగమైందని,వెనిజులా ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నుకున్న అధ్యక్షుడు నికోలాస్ మధురోను మరియు అతని సతీమణిని అక్రమంగా అరెస్టు చేయడం అనేది కేవలం ఒక దేశంపై దాడి మాత్రమే కాదు అని, అంతర్జాతీయ రాజకీయ వ్యవస్థపై, సార్వభౌమత్వ సూత్రాలపై చేసిన బహిరంగ దాడి అని అన్నారు. ఐక్యరాజ్యసమితి చార్టర్ ప్రకారం ప్రతి దేశానికి తన రాజకీయ వ్యవస్థను, ప్రభుత్వాన్ని నిర్ణయించుకునే హక్కు ఉందని, కానీ అమెరికా తనను తాను "ప్రపంచ పోలీస్"గా ప్రకటించుకుని, తనకు నచ్చని ప్రభుత్వాలను కూల్చడం, ఆ దేశాలపై ఆంక్షలు విధించడం, నాయకులను నేరస్తులుగా ముద్రవేయడం వంటి చర్యలకు పాల్పడుతోందని. ఇది నియమాల ఆధారిత అంతర్జాతీయ వ్యవస్థను అమెరికానే ధ్వంసం చేస్తున్న దుష్ట రాజకీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. లాటిన్ అమెరికా దేశాలపై అమెరికా జోక్యం కొత్తదేమి కాదని, చిలీ నుంచి క్యూబా వరకు, లిబియా నుంచి ఇరాన్ వరకు సహజ వనరులు, చమురు, భౌగోళిక ప్రాధాన్యత ఉన్న దేశాలపై ఆధిపత్యం కోసం అమెరికా సృష్టించిన రాజకీయ అస్థిరత చరిత్ర ప్రపంచానికి తెలిసిందేనని, వెనిజులాపై జరుగుతున్న ఈ అక్రమ అరెస్టు కూడా ఆ వనరుల రాజకీయాల లలో భాగమే అన్నారు. ఒక దేశాధ్యక్షుడిని, అతని కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని అంతర్జాతీయ చట్టాలను పక్కన పెట్టి చర్యలు తీసుకోవడం రాష్ట్రాధికారం అనే మూలసూత్రానికే సవాలల్ గా మారిందని,రేపు ఇది ఏ దేశానికైనా వర్తించవచ్చు అని,అందుకే ఇది వెనిజులా సమస్య మాత్రమే కాదు ప్రపంచంలోని అన్ని స్వతంత్ర దేశాలకు సంబంధించిన హెచ్చరిక భావించాలని, ప్రపంచంలో బహుళ ధ్రువాల దిశగా రాజకీయాలు మారుతున్న ఈ సమయంలో, అమెరికా చేస్తున్న ఇలాంటి చర్యలు యుద్ధపు మానసికతను మళ్లీ రుద్దే ప్రయత్నంగా కనిపిస్తున్నాయని, ఇది అంతర్జాతీయ శాంతికి, దేశాల మధ్య సహకారానికి ప్రమాదకరం అని అన్నారు. మధురో దంపతులపై చేపట్టిన అక్రమ చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, వెనిజులా సార్వభౌమత్వాన్ని గౌరవించాలని, ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సంస్థలు అమెరికా దౌర్జన్యంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని, ప్రపంచ ప్రజాస్వామ్యాన్ని నిజంగా నమ్మే దేశాలు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, యువత ఈ సామ్రాజ్యవాద రాజకీయాలకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలవాల్సిన సమయం ఇదని, అంతర్జాతీయ న్యాయం సామ్రాజ్యవాదానికి లోబడకూడద అన్నారు.

# మొదలైన అభివృద్ధి పనులు

- శిథిలా వ్యవస్థలో ఉన్న ఇండ్లకు చదును
- గ్రామాభివృద్దే తన ధ్యేయం అంటున్న నూతన సర్పంచ్

యాచారం జనవరి 04(తెలంగాణ పత్రిక ):



యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామ పంచాయతీ సమస్యలపై నూతన సర్పంచ్ బెల్లి అశోక్ యాదవ్ దూసుకు పోతున్నారు. గ్రామ ప్రజలతో కలిసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నారు. అభివృద్ధికి పెద్దపీట వేసేలా దృష్టి పెడుతు న్నారు. గ్రామ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామంలో శిథిలా వ్యవస్థలో ఉన్న పాత ఇండ్లను, మట్టి కుప్పలను చదును చేయిస్తు న్నారు. ఈ సందర్భంగా బెల్లి అశోక్ యాదవ్ మాట్లాడుతూ. గ్రామాభివృద్ధికి, గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు. పంచాయతీలో ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రధానంగా నీటి సమస్య తలెత్తకుండా వచ్చే ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చెడిపోయిన బోర్ వెల్ మరమ్మత్తు పనులు కూడా చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, ప్రజలు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# బొమ్మకల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- పెద్ద ఎత్తున తరలివచ్చిన డివిజన్ ప్రజలు



కరీంనగర్ టౌన్,జనవరి4(తెలంగాణ పత్రిక)

భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ అజయ్ ఆధ్వర్యంలో హంస హస్పిటల్స్ , గుడ్ లైఫ్ హస్పిటల్స్ కరీంనగర్ వారి సహకారంతో ఆదివారం రోజున బొమ్మ కల్ లోని కృష్ణానగర్ జెండా గడ్డ వద్ద చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇట్టి వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున స్థానిక డివిజన్ ప్రజలు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ముఖ్యంగా వైద్య శిబిరంలో కంటి, దంత, రక్తపరీక్షలు, బీపీ,షుగర్ పరీక్షలను ఉచితంగా చేపట్టి, అవసరమైన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవుదుర్తి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎలగందుల నందకుమార్ రైల్వే బోర్డు సభ్యులు పాశం తిరుపతి, మాసం గణేశ్ గాలిపల్లి నారాయణ పెద్ది లక్ష్మణ్, శ్రీరాముల శ్రీకాంత్,అరుణ్ శివాలయం, చింతల సతీష్,గంగారపు వంశీ తోడేంగల హరీష్, కాంపెల్లి నందు, గెల్లు అనిల్, జగజీవన్, శివాజీ మరియు 34 వ ,6వ డివిజన్ నాయకులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి, జనవరి 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్డు భవనాల అతిథి గృహంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసి అనంతరం శాలువాతో సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ దోమకొండ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తాటిపల్లిశ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆశబోయిన శ్రీనివాస్ ,మాజీ ఎంపిటిసి నల్లపు శ్రీనివాస్,సీనియర్ నాయకులు అండెంశంకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "పాలకవర్గ సభ్యులను సన్మానించిన గోనేరెడ్డి సంఘ సభ్యులు!

సదాశివనగర్,జనవరి4(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో ఆదివారం గోనేరెడ్డి సంఘ సభ్యుల ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోనేరెడ్డి సంఘ అధ్యక్షులు బొలిపల్లి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..నూతన పాలకవర్గ సభ్యులు గ్రామానికి అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచడం కొరకు కృషి చేయాలాన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల నర్సింలు,ఉప సర్పంచ్ పయ్యావుల గంగాధర్, సంఘ ఉపాధ్యక్షులు ఎర్ర విట్టల్,కార్యదర్శి చిట్కూరి మహేందర్ రెడ్డి, కోశాధికారి ఎర్ర శ్రీకాంత్,సంఘ సభ్యులు మద్దుల రాములు,చిట్కూరి రాజేశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి,నర్సారెడ్డి, ఎర్ర సంతోష్ రెడ్డి, వంగరాజు రెడ్డి,సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## బాధితులకు గుండె ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.



కోదాడ : జనవరి 04(తెలంగాణ పత్రిక)

కోదాడ పెద్ద చెరువు ను ఆక్రమించుకున్నారని వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు 372 మందికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. నోటీసుల జారీ తో కంటిమీద కునుకు లేకుండా భయభ్రాంతులకు గురవుతున్న పట్టణ పరిధిలోని సాయిబాబా థియేటర్ సమీపంలోని వీధులలో రేకుల ఇల్లు ,గుడిసెలు తిరిగి బాధితులను సోమవారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గుండె ధైర్యం చెప్పి ఓదార్చారు. నోటీసులు జారీ అయిన 372 మందిలో 200 మంది దారిద్ర రేఖ దిగువ బాగాన ఉండి కూలీ నాలి చేసుకొనే నిరుపేదలు ఉండటం గమనార్హం.50 సంవత్సరాల నుండి ఇక్కడే జీవిస్తున్నామని 40 గజాల స్థలంలో ఇల్లు కట్టుకొని పొట్ట కూటి కోసం కూలికెళ్తూ బతుకుతుంటే ఈ మాయదారి నోటీసులతో కంటిమీద కునుకు లేదని తమ గోడును వెళ్లబోసుకున్నారు. వేల గజాల ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసు కోవాలని మా మీద ఈ జులుం ఏమిటని కన్నీటి పర్యంతరమయ్యారు. మమ్మల్ని చంపిన తర్వాతే మా ఇల్లు కూలగొట్టాలని మాజీ ఎమ్మెల్యే ఎదుట స్పష్టం చేశారు. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, మీ పక్షాన న్యాయ, ప్రత్యక్షపోరాటం చేస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు. బాధితులు ఆక్రమణదారులైతే ఇళ్ల నిర్మాణానికిఅనుమతులు ఎలా ఇచ్చారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. ఇంటి పన్ను నీటి పన్ను కరెంటు బిల్లులు చెల్లిస్తున్నప్పుడు ఈ విషయం ఎందుకు గుర్తుకు రాలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు నోటీసుల పేరుతో రెవెన్యూ మున్సిపల్ అధికారులు బాధితుల ను భయభ్రాంతులను చేయటం సమంజసం కాదన్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులే బాధితుల పక్షాన నోటీసులకు సమాధానం చెప్పాలన్నారు. ఓ పక్క కోదాడ మున్సిపాలిటీ పరిధిలో అధికారులు లంచాల కు అలవాటు పడి ప్రభుత్వ స్థలాలను ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని అపార్ట్మెంట్లు కట్టుకున్న దురాక్రమణదారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పిచ్చుక పై బ్రహ్మాస్త్రంలా నిరుపేదలను ఆక్రమణదారులు అనటం శోచనీయమన్నారు. మరొక్కసారి బాధితులను ఇబ్బంది పెడితే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. బాధితులకు అండగా ఉంటామని, మీ ఇళ్లకు నేనే భరోసా అని మాజీ ఎమ్మెల్యే బొల్లం బాధితులకు గుండె ధైర్యం కల్పించారు. ఆయన వెంట టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ మాజిక కౌన్సిలర్ చింతల నాగేశ్వరరావు ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## ఓవైపు కోతులు..మరోవైపు కుక్కలు..

- బయట ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు
- నియంత్రణ చేపట్టాలని ప్రజల ఆవేదన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల ప్రజలు బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. వివిధ పనుల నిమిత్తం బయటకు రావాలన్నా, పోవాలన్నా కుక్కలు,కోతులు దాడి చేస్తాయని బెదిరి పోతున్నారు.ఒకటి రెండు కాదు పదుల సంఖ్యలో వీధులలో తిరుగుతూ ప్రజలపైకి దూకడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటవీ ప్రాంతాలలో ఉండాల్సిన కోతులు నివాస ప్రాంతాలకు వచ్చి గృహాలను గుల్ల చేస్తున్నాయి ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు భయంతో బయటికి రాలేని పరిస్థితి ఉందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసు కొవచ్చు. ఒక వైపు కోతుల బెడద అయితే మరో వైపు కుక్కల గుంపు తోడైంది. కుక్కలు కూడ పదుల సంఖ్యలో భౌ..భౌ.. అంటూ ప్రజలను పరుగులు పెట్టిస్తున్నాయి.ఇప్పటికే పలు గ్రామాల్లో కుక్క దాడిలో గాయాలైన ఘటనలు అనేకం ఉన్నాయి. అలాంటి ఘటనలు ఇక్కడ జరగకముందే గ్రామ పంచాయతీ పాలకవర్గంతో పాటు అధికారులు స్పందించి కోతులను, కుక్కలను పట్టుకొని అటవీ ప్రాంతాల్లో వదిలేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తూ చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.దీంతో రోడ్లమీద ప్రయాణిం చాలంటేనే ప్రజలు భయాభ్రాంతులకు గురవుతున్నారు గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు అధికారులు స్పందించి వాటి నివారణ కోసం చర్యలు తీసుకుని ప్రజలను కాపాడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ ఎన్నారై సానబోయిన రాజ్ కుమార్ జన్మదిన వేడుక

- బిఆర్ ఎస్ పార్టీ నాయకులు

నర్సంపేట/దుగ్గొండి జనవరి 04 తెలంగాణ పత్రిక

బిఆర్ ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గం యూత్ కన్వీనర్, రేజ్లింగ్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్, టి ఏ డి యు రాష్ట్ర అడ్వయిజరి బోర్డు మెంబర్, యూత్ ఫర్ స్వచ్ దుగ్గొండి వేవస్థాపకులు మన ప్రియతమ నాయకులు జన బాంధవుడు శానబోయిన రాజుకుమార్ పుట్టిన రోజు వేడుకలు మండలములో టిఎడియు మండల కమిటీ, రేజ్లింగ్ అసోసియేషన్, యూత్ ఫర్ స్వచ్ దుగ్గొండి ఆధ్వర్యంలో అంగరంఘ వైభవంఘా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం ముఖ్య అతదిలు దుగ్గొండి గ్రామ సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ పాలుగొని కేక్ కట్ చేయడం జరిగిందు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ మోడెం



విద్యాసాగర్,మాజీ సర్పంచ్ అరెల్లి చెందన,రేజ్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యాదగిరి సుధాకర్,కొల్లూరి మోహన్ రావు, యూత్ ఫర్ స్వచ్ఛ దుగ్గొండి కన్వీనర్ అంబీర్ రమేష్, వెంకటాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు కందిపెల్లి శెంకర్,పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ మాజీ సింగతి కార్తీక్,గుండెకారి రవికుమార్, టి ఏ డి యు



మండల అధ్యక్షులు బూర రామకృష్ణ గౌడ్,దండు రాజు, తెప్పే శెంకర్, అశోక్, రాజు, సాంబ, దేవేందర్, జెటబోయిన రాజు, కక్కెర్ల ప్రమోద్,పెండ్లి సాయి వర్ధన్,కత్తి చెందు, ఎండి చాంద్ పాషా, మాలగాని రమేష్,యర శ్రీనివాస్, అఖిల్, దయాకర్, పుస్కూరి కృష్ణ, దేవేందర్ తదితరులు పాలుగోన్నారు.

## పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు పై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

తెలంగాణ పత్రిక దమ్మపేట అశ్వారావుపేట జనవరి 4

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శాసనసభలో సమగ్రంగా, స్పష్టంగా, ప్రజల పక్షాన గళమెత్తారు. గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా రూపొందించిన ఈ బిల్లు ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యంలో గ్రామ పంచాయతీలే ప్రాథమిక శక్తికేంద్రాలు అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వేగవంతం కావాలంటే పంచాయతీలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి, పరిపాలనా అధికారాలు, నిర్ణయ స్వేచ్ఛ తప్పనిసరిగా కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులోని ముఖ్య అంశాలను వివరించిన ఎమ్మెల్యే, ఈ బిల్లు ద్వారా గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు చేరే విధానం బలోపేతం అవుతుందని, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల పాత్ర మరింత విస్తరిస్తుందని, గ్రామాభివృద్ధి పనుల్లో ప్రజల పాల్గొనడం పెరుగుతుందని, నిర్ణయాలలో వేగం పెరిగి పనులు ఆలస్యం కాకుండా పూర్తయ్యే అవకాశాలు ఉంటాయని వివరించారు. ప్రత్యేకంగా



అశ్వారావుపేట నియోజకవర్గంలో ఉన్న గిరిజన గ్రామాలు, అటవీ ప్రాంతాలు, దూర గ్రామాల పరిస్థితులను అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక వసతులు ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అవసరాలను తీర్చడంలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే, పంచాయతీల ద్వారా అమలు చేసే ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. అవినీతి రహిత పాలన, పారదర్శకత, ప్రజలకు జవాబుదారీతనం ఈ సవరణ బిల్లుతో మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా పంచాయతీల పాత్ర పెరగాల్సిన అవసరం ఉందని జారె ఆదినారాయణ అన్నారు. ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాలు, రైతు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలంటే స్థానిక సంస్థలకు అధికారం ఇవ్వాలని సూచించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతమైతేనే గ్రామాల్లో నిజమైన అభివృద్ధి కనిపిస్తుందని, పట్టణాలకు వలసలు తగ్గుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ చట్ట సవరణ బిల్లు గ్రామ పాలనలో ఒక చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేసిన ఈ ప్రసంగానికి అసెంబ్లీలోని పలువురు సభ్యులు మద్దతు తెలిపారు. గ్రామీణాభివృద్ధిపై ఆయన చూపిన అవగాహన, అనుభవం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను సభ ప్రశంసించింది. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు కూడా తమ ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతూ, గ్రామాల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషి కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై ఆయన చేసిన ప్రసంగం గ్రామీణ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే విధంగా ఉందని స్థానిక నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కోదాడ పెద్ద చెరువులో అక్రమంగా ఇల్లు నిర్మించిన కబ్జాదారులు
## 372 మందిని గుర్తించి ఇళ్ల పై నోటీసులు జారీ

- వారం రోజుల్లోగా సంజాయిషీ ఇవ్వాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశం
- 372 మంది కబ్జాదారులను గుర్తించిన అధికార యంత్రాంగం

కోదాడ: జనవరి 04 (తెలంగాణ పత్రిక)

నిజాం కాలానికి ముందు నుంచి కోదాడ కలపతెరువుగా సాగు, త్రాగు నీరు అందిస్తున్న పెద్ద చెరువు కనిపించకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. వందలాది మంది మత్స్య కార్మిక కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్న చెరువు క్రమంగా కబ్జాదారుల ఆధీనంలోకి వెళ్ళిపోతుంది అధికారుల వృధా శీనన్నత కోట్ల విలువైన చెరువు శిఖం భూమి కబ్జాకు గురవుతున్నాయి ప్రతి ఏటా చెరువు ఆక్రమణకు గురవుతున్న అధికారులు పట్టించుకోకుండా తమకు ఏమీ తెలియదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీనిపై సామాజిక కార్యకర్తలు అనేక సార్లు ఫిర్యాదులు చేసినా, మీడియా అనేక కథనాలు వేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కోర్టు తీర్పుతో అధికారులు ఇప్పుడు చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు.

ఆక్రమణలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సీరియస్....

కోదాడ పెద్దచెరువు ఆక్రమణలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మరోసారి సీరియస్ అయ్యింది. పెద్దచెరువు ఆక్రమణలపై వివిధ పత్రికల్లో వచ్చిన వార్త లపై సుమోటోగా కేసు నెం: (125/2023) కేసు నమోదు చేసిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్,చెన్నై (సౌత్ జోన్) ఆక్రమణదారులకు తాజాగా నోటీసులు జారీచేసింది. వీరంతా నోటీసులు అందుకున్న వారం రోజుల్లోగా నేషనల్ ట్రిబ్యునల్ కోర్టులో సమాధానం ఇవ్వాల్సిందిగా అందులో పేర్కొంది. గతేడాది దీనిపై రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుద లశాఖ అధికారులతో సంయుక్త సర్వే చేయించారు. రిపోర్టు ప్రకారం చెరువులో ఉన్న శిఖం, ఎఫ్ఎల్, ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో 372 మంది ఆక్రమణలకు పాల్పడ్డారని అధికారులు గుర్తించి వీరంద రికి నోటీసులు జారీచేశారు. అయితే ఆక్రమించుకున్న స్థలంలో అపార్టుమెంట్లు, కల్యాణ మండపా లు, కళాశాలలు, పాఠశాలలు, క్లబ్లు నిర్మించారు.



వందల ఎకరాలలో ఆక్రమణ..

కోదాడ పెద్దచెరువు మొత్తం 727 ఎకరాల 16 గుంటల విస్తీర్ణంలో ఉంది. దీనిలో 413.27 ఎకరాలు శిఖం భూమిగా, 107.37 ఎకరాలు ప్రభుత్వ భూమి, అసైన్డ్ ల్యాండ్ 49.04 ఎకరాలు, ఇనాం భూములు 34.32 ఎకరాలు, పట్టా భూములు 121.36 ఎకరాలున్నాయి. దీని కింద 938 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ చెరువు కోదాడ, అనంతగిరి, ఖానాపురం రెవెన్యూ పరిధిలో ఉంది. ఈ చెరువు కోదాడ పట్టణానికి ఆనుకుని ఉండడంతో ఆక్రమ ణలు జోరుగా సాగాయి. ప్రస్తుతం ఈ చెరువులో 200 ఎకరాలకుపైగా ఆక్రమణలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఆక్రమణలపై అనేక సంవత్స రాలుగా పత్రికల్లో వార్తలు రావడంతో స్పందించిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సుమోటోగా కేసు నమోదు చేసి ఆక్రమణదారులను గుర్తించాల్సిందిగా ఆదేశించింది.

కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం!

కోర్టు ఆదేశాల నేపథ్యంలో చెరువు ఆక్రమణలపై కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేస్తున్నారు. నోటీసులకు ఇచ్చే వివరణలను పరిశీలించిన అనంతరం కూల్చివేతల దిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది. చెరువు కాపాడితే భవిష్యత్తు కాపాడినట్టేపెద్ద చెరువు కోదాడ పట్టణానికి తాగునీటి అవసరాలతో పాటు భూగర్భ జలాల పెరుగుదల, వరద నియంత్రణకు కీలకమని నిపుణులు చెబుతున్నారు. చెరువు ఆక్రమణలు కొనసాగితే భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తీవ్రరూపం దాల్చుతాయని హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో కోర్టు



ఆదేశాలు కచ్చితంగా అమలవుతాయా? ఆక్రమణలకు నిజంగానే బ్రేక్ పడుతుందా?లేదా రాజకీయ ఒత్తిళ్లతో వ్యవహారం నీరుగారుతుందా అన్న ప్రశ్నలు ఇప్పుడు కోదాడలో హాట్ టాపిక్గా మారాయి.

రాజకీయాల్లో కీలక మలుపుపెద్ద చెరువు వ్యవహారం

ఇక నోటీసుల అనంతరం కూల్చివేతల దశకు వెళ్తే రాజకీయ నేతల అసలు వైఖరి బయటపడనుంది. ఇంకో నెలలో మున్సిపల్ ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో. రాజకీయ నాయకులు కోర్టు ఆదేశాల అమలుకు అండగా నిలుస్తారా? లేక వెనుకదారి రాజకీయాలతో వ్యవహారాన్ని నీరుగారుస్తారా? అన్నదే కీలకం.కోదాడ రాజకీయాల్లో కీలక మలుపుపెద్ద చెరువు వ్యవహారం కోదాడ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని విశ్లేషకులు చెబుతున్నారు. చెరువు కాపాడితే ప్రజల మద్దతు దక్కుతుందా? లేక ఆక్రమణదారుల వైపు నిలిస్తే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమా? అన్నది త్వరలో తేలనుంది.కోర్టు ఆదేశాల అమలు విషయంలో పాలకుల చిత్తశుద్ధే అసలు పరీక్షగా మారింది.

వారం రోజుల్లో వివరణ ఇవ్వాలి: సూర్యనారాయణ, ఆర్డీఓ, కోదాడ

చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ కోర్టు ఆదేశాల ప్రకారం పెద్ద చెరు వులో ఇళ్లు నిర్మించిన 372 మందికి నోటీసులు పంపిణీ చేస్తున్నాం. నోటీసులు అందుకున్న ఇంటి యజమానులు వారం రోజుల్లో వివరణ ఇవ్వాల్సి ఉంది. తర్వాత కోర్టు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

# పీజేఆర్ రోడ్డు పై ప్రజల గళం.. మౌలిక సదుపాయాలు ఇవ్వండి

- కోట్ల రూపాయల పన్నులు చెల్లిస్తున్నా రోడ్లు,డ్రైనేజీలు లేవు.. తల్లులు, పిల్లలు, వృద్ధులతో కలిసి రోడ్డెక్కిన వేలాది మంది..
- ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ స్పందించాలంటూ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి, డిమాండ్..





రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 04,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అత్యంత కీలకమైన పీజేఆర్ రోడ్డులో నెలకొన్న దయనీయ పరిస్థితులపై ప్రజలు గళం విప్పారు. పన్నుల రూపంలో ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు అందకపోవడంతో అపార్ట్మెంట్, కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్, కేఎస్ఆర్ ఎనక్లేవ్, గ్రీన్ ఫీల్డ్స్, అపర్ణ అపార్ట్మెంట్ల కాలనీ వాసులతో కలిసి పీజేఆర్ రోడ్డును పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నవతారెడ్డి, మాట్లాడుతూ పీజేఆర్ రోడ్డు పూర్తిగా ధ్వంసమై ప్రయాణానికి అగమ్యగోచరంగా మారిందని, వర్షం పడితే నీరు నిలిచి వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విఫలమై మురుగు నీరు రోడ్లపైకి వస్తోందని, దోమలు, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా తల్లులు, చిన్న పిల్లలు, వృద్ధులు అందరూ కలిసి రోడ్డుపైకి వచ్చి మౌలిక సదుపాయాల కోసం నిరసన తెలుపుతున్న విషయం ఎమ్మెల్యే అరికెపుడి గాంధీకి కనబడటం లేదా?, అని నవత రెడ్డి, ప్రశ్నించారు. పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు చెల్లిస్తున్న ప్రజలకు కనీస రోడ్డు, డ్రైనేజీ సౌకర్యాలు కూడా ఇవ్వలేకపోవడం పరిపాలనా వైఫల్యమని విమర్శించారు. మాకు ఫ్యూచర్ సిటీ వద్దు. ముందుగా ఉన్న సిటీలో మౌలిక సదుపాయాలు ఇవ్వండి, అంటూ వేలాది మంది ప్రజలు రోడ్డెక్కి నిలదీస్తుంటే పాలకులు మౌనం వహించడం దురదృష్టకరమన్నారు. అభివృద్ధి అనేది కేవలం ప్రకటనలకే పరిమితమైందని, ప్రజల జీవితాల్లో మాత్రం కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాది మంది నిత్యం ప్రయాణించే పీజేఆర్ రోడ్డులో కనీస సౌకర్యాలు లేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని తక్షణమే శాశ్వత రోడ్డు నిర్మాణం, సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సహనానికి పరీక్ష పెడితే బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి. హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సలీం, చందర్ రావు, గౌస్, శ్రీనివాస్ (బాబ్యూ), జే.వి. రావు, గణేష్ రెడ్డి, శోభ, చక్రవర్తి, రాజు, గంగాధర్, నగేష్ రెడ్డి, ఉపేందర్, వంశీ, శ్రీకాంత్, దుర్గ ప్రసాద్, సునీత, శభనా, బాబా, అనంత రెడ్డి, మానస తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ధర్మమే ఆయుధం.పది తలల రావణుడినే రాముడు నరికాడు

- కాంగ్రెస్ వేదిక పై జీవన్ రెడ్డి ఫైర్.
జీవన్ రెడ్డి వర్సెస్ సంజయ్ కుమార్ రాజకీయ యుద్ధం.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 4

జగిత్యాల రాజకీయాల్లో చాలా కాలంగా మగ్గుతున్న విభేదాలు ఇప్పుడు బహిరంగంగా పేలాయి. పట్టణంలోని ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి జీవన్ రెడ్డి హాట్ కామెంట్స్‌తో హీట్ ఎక్కింది. ఈ వ్యాఖ్యలన్నీ నేరుగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఉద్దేశించినవే కావడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. సంజయ్ కుమార్ గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉండి ఎమ్మెల్యేగా గెలిచారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జగిత్యాల రాజకీయాల్లో కీలక మలుపు.అయితే కాంగ్రెస్‌లోకి వచ్చిన వెంటనే,నియోజకవర్గంలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న జీవన్ రెడ్డికి సంజయ్ కుమార్ కంటగింపుగా మారారన్న ఆరోపణలు తెరపైకి వచ్చాయి. ఇరువురి మధ్య విభేదాలు ఒక్కరోజులో ఏర్పడినవి కావు. స్థానిక సంస్థల్లో నియామకాలు, పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యం, స్తానిక,మున్సిపల్ ఎన్నికల వ్యూహాలు,కార్యకర్తల పాత్ర వంటి అంశాల్లో గతంలోనే పలుమార్లు మాటల యుద్ధం జరిగింది. కాంగ్రెస్‌లోకి కొత్తగా వచ్చిన నేతలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్న భావన జీవన్ రెడ్డి వర్గంలో అసంతృప్తిని పెంచింది.
మరోవైపు,సంజయ్ కుమార్ విస్తృత మద్దతుతో ముందుకు వెళ్లాల్సిందే జగిత్యాల నియోజకవర్గం మద్దతు ఉండాల్సిందే అనే వాదనను వినిపించారు.ఆదివారం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆవేశంతో మాట్లాడారు.మాకు ఎవరైనా అడ్డం వస్తే నరుకుతాం అంటూ తీవ్ర హెచ్చరిక జారీ చేసిన ఆయన, ధర్మాన్ని నమ్ముకున్న రాముడే రావణుడి పది తలలు నరికాడని ఉదాహరణగా పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని తూట్లు పొడిచి పార్టీలోకి వచ్చావు నువ్వు ఎంత? ఒక తలకాయ! అంటూ ఎమ్మెల్యేపై తీవ్ర విమర్శలు చేశారు.జీవన్ రెడ్డి వ్యాఖ్యల్లో ప్రధానంగా ప్రతిఫలించిన అంశం కార్యకర్తల హక్కులు.కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలకే టిక్కెట్లు ఇవ్వాలని, కార్యకర్తల హక్కుల కోసం ఏ త్యాగానికైనా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు.ఎప్పుడూ జెండా పట్టని వారు కాంగ్రెస్‌లోకి రావడం సహించం,కాంగ్రెస్ పార్టీ అంగట్లో సరుకు కాదు అనే వ్యాఖ్యలు పార్టీ లోపల స్పష్టమైన గీత గీసినట్లయ్యాయి.రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని,50 వార్డుల్లో గెలిచి జగిత్యాల మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యం అని జీవన్ రెడ్డి ప్రకటించారు.మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలే రథసారథులని ఆయన స్పష్టంగా చెప్పారు.ఈ పరిణామాలు జగిత్యాల కాంగ్రెస్‌లో రెండు ధోరణులు స్పష్టంగా కనిపిస్తున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ఒకవైపు సంప్రదాయ కాంగ్రెస్ నాయకత్వం, కార్యకర్తల ఆధారిత రాజకీయాలు. మరోవైపు బిఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యే ప్రభావంతో కొత్త రాజకీయ శైలి.ఈ రెండింటి మధ్య జరుగుతున్న ఈ బహిరంగ ఘర్షణ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనుందని అంచనా.ఇందిరా భవన్ వేదికగా జరిగిన ఈ సమావేశం,జగిత్యాల కాంగ్రెస్‌లో అంతర్గత పోరు ఇక దాచిపెట్టే దశ దాటిందని స్పష్టం చేసింది.జీవన్ రెడ్డి సంజయ్ కుమార్ మధ్య రాజకీయ యుద్ధం ఎటు దారి తీస్తుందో,చివరికి కార్యకర్తలే ఎవరి వైపు నిలుస్తారో రానున్న రోజుల్లో తేలనుంది.

# పేద పిల్లల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న దుర్గాపూర్ మదర్సా





- మదర్సా వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ అభినందనీయులు
- జమైతుల్ ఉల్ మా రాష్ట్ర అధ్యక్షుడు ఎహాసాసోద్దిన్, ప్రధాన కార్యదర్శి సబీర్ సాహెబ్
- గురువు అబ్దుల్ ఖాదిర్ కు కారు బహుకరించి గురు భక్తి చాటుకున్న మదర్సా పూర్వ విద్యార్థులు
- మౌలానా అహమద్ నద్వీ చైర్మన్ మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ

కోదాడ: జనవరి 04(తెలంగాణ పత్రిక)

పేద పిల్లల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న దుర్గాపూర్ మదర్స వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాదిర్ అభినందనీయులని జమైతుల్ ఉల్ మా రాష్ట్ర అధ్యక్షుడు ఎహాసాసోద్దిన్, ప్రధాన కార్యదర్శి సబీర్ సాహెబ్ లు అన్నారు. ఆది వారం కోదాడ లోని దుర్గాపురం మదర్సా లో జమైతుల్ ఉల్ మా రాష్ట్ర అధ్యక్షుడు ఎహాసాసోద్దిన్ కు నిర్వహించిన అభినందన సన్మాన కార్యక్రమం లో వారు మాట్లాడారు. గత 50 ఏళ్లుగా వేలాది మంది పేద పిల్లలకు ఉచిత వసతి, ఉచిత ఆధ్యాత్మిక, సాధారణ విద్యను అందిస్తూ ప్రయోజకులు చేయడం లో పాఠశాల వ్యవస్థాపకులు అబ్దుల్ ఖాదర్ సాహెబ్ ప్రశంస నీయులన్నారు. కాగా పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ గురువు అబ్దుల్ ఖదీర్ కు కారు బహుకరించి తమ గురు భక్తిని చాటుకున్నారు. గురువు వల్లే తాము సమాజం లో ఉన్నత స్థాయి కి ఎదిగామని గురువు కు ఏమి ఇచ్చిన తమ ఋణం తీరదన్నారు. పూర్వ విద్యార్థులు గురువు కు బహుమతి గా కారు ఇవ్వడం పట్ల పూర్వ విద్యార్థులను ముఖ్య అతిథులు అభినందించారు. కాగా ఆర్గనైజర్ మదీనా మోడల్ స్కూల్ చైర్మన్ మౌలానా అహ్మద్ నద్వి మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు, ఆధ్యాత్మిక జిజ్ఞాస పెంపొందించడమే తమ లక్ష్యం అన్నారు.కాగా వివిధ ప్రాంతాల నుండి వెయ్యి మందికి పైగా పూర్వ విద్యార్థులు, ఆధ్యాత్మిక వేత్తలు తరలి వచ్చారు. ఆర్గనైజర్ మౌలానా అహ్మద్ నద్వి అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షుడు మౌలానా అత్తహర్, మిరాజుదిన్, మౌలానా హమీద్ సాబ్,హాఫీజ్ అబ్దుల్ ఖదీర్, ముఫ్తీ అత్తహర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

- జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజేంగి నందయ్య.
- జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 4

దేశంలో ప్రత్యేకమైన, గొప్ప వృత్తి నైపుణ్యాన్ని కలిగిన ఘనత కేవలం పద్మశాలీకే ఉందని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజేంగి నందయ్య, జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కొనియాడారు. ఆదివారం జగిత్యాల జిల్లా మాల్యల మండల కేంద్రంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశంలో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సర్పంచ్ లను, వార్డు మెంబర్లను సన్మానించి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. పద్మశాలీలు సంఘటితమై ఐకమత్యంతో మెదిలి తమ గౌరవాన్ని, ప్రతిష్టతను పెంచుకోవాలని సూచించారు. చట్ట సభలకు ప్రాతినిథ్యం వహించినప్పుడు మాత్రమే తమ న్యాయమైన కోర్కెలు సాధించు కోగలుగుతామన్నరు. పార్టీలకతీతంగా చట్టసభలకు పద్మశాలీ బిడ్డలను పంపించుకోవాల్సిన అవశ్యకతను గుర్తించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మల్యాల సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్,రాష్ట్ర పద్మశాలి నాయకులు బోగ వెంకటేశ్వర్లు, మల్యాల మండల అధ్యక్షుడు ముల్క మల్లయ్య, పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, కుల బంధువులు, నాయకులు పాల్గొన్నారు.

## 22వ డివిజన్‌లో జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహణ



తెలంగాణ పత్రిక జనవరి 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు 22వ డివిజన్ పరిధిలో మహిళల కోసం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలు స్థానిక మహిళల నుంచి విస్తృత స్పందనను పొందాయి. సాంస్కృతిక సంప్రదాయాల ను కాపాడుతూ, మహిళల ప్రతిభను వెలికి తీసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు తమ సృజనాత్మకతను, కళాత్మక ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. పోటీల అనంతరం విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మూడో బహుమతిని గెలుచుకున్న మహిళలకు ఆర్కే కాటబత్తిన రైస్ కుక్కర్‌ను బహుమతిగా అందజేశారు. ఆయన మాట్లాడు ఓతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షిస్తూ, ఇలాంటి పోటీలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోటీల ముగింపులో పాల్గొన్న ప్రతి మహిళను నిర్వాహకులు అభినందించారు.

## శ్రీ కొమ్మల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా అన్నదానం

- అన్నదాతలుగా విరాటి స్వర్ణ రవీందర్ రెడ్డి




పరకాల/గీసుకొండ జనవరి 04 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల శివారు గుట్టమీద స్వయంభు గా వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆ స్వామి మహిమలు అంతా ఇంతా కాదు పల్లె పల్లెనా గ్రామ గ్రామాన మారు మ్రోగు తున్న నామస్మరణం నరసింహునిది ఆ స్వామి మహిమలు చూడ ప్రజల తాండో పతండలుగా తరలివస్తారు, ప్రతి సంవత్సరం హోలీ పౌర్ణమి రోజు నుండి తెలుగు సంవత్సరాది ఉగాది వరకు రాష్ట్ర నలమూలాల నుండి లక్షలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి ముక్కులు తీర్చుకుంటారు. అదేవిధంగా ప్రతి శనివారం రోజున స్వామి వారి సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నదానం దాతలు ఆలయ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి స్వర్ణలత దంపతులు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయటం మా యొక్క అదృష్టంగా భావిస్తున్నాము ఈ ప్రాంతంలో స్వామి స్వయంభుగా వెలవడం ఈ ప్రాంత ప్రజలు ఎంతో అదృష్టవంతులని అదేవిధంగా అన్నదానం చేయడం ద్వారా ధన ప్రాప్తి ఆరోగ్య ప్రాప్తి కలుగుతుందని వారు తెలియజేశారు.

## నర్సంపేట మున్సిపాలిటి పై కాషాయ జెండా ఎగరవేస్తాం - రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జనవరి 04 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ గారి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికలకు నర్సంపేట నియోజకవర్గ నాయకులు సంసిద్ధం కావాలని కోరారు,కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, నర్సంపేట మున్సిపాలిటీకి గత 11 సంవత్సరాలుగా కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని,ఇటీవల మున్సిపాలిటీలో విలీనం అయిన గ్రామాలకు అమృత్ పథకం కింద 32 కోట్ల రూపాయలు కూడా కేంద్ర ప్రభుత్వామే కేటాయించింది.నర్సంపేట పట్టణంలో మంజూరు అయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ హాస్పిటల్ కి ఎన్ హెచ్ ఎం పథకం ద్వారా 68 కోట్ల రూపాయలను మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని,ఇంకా చాలా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం కానీ సైడ్ డ్రైనేజీ పనులు కానీ,సెంట్రల్ లైటింగ్ గాని ఇంకా చెప్పుకుంటు పోతే చాలా పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని .మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఓ కార్యక్రమంలో 2023 లో పోటీ చేసిన అభ్యర్థి కంభంపాటి పుల్లారావు ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహా రాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి ,సీనియర్ నాయకులు కునమల్లా పృథ్వీ రాజ్ ,మల్యాల వినయ్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ గంగిడి మహేందర్ రెడ్డి ,పొదిల్లా రాంచందర్ ,శీలం సత్యనారాయణ ,బాల్నే జగన్ ,మాజీ కౌన్సిలర్ వీరన్న ,పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు, బీజేవైఎం జిల్లా,నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారుడ.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





కరీంనగర్ టౌన్,జనవరి4(తెలంగాణ పత్రిక)

పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రేకుర్తి డివిజన్ లో అంబేద్కర్ చౌరస్తా నుండి సమ్మక్క కు వెళ్లే రోడ్డు 15 లక్షలతో 200 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. అనంతరం హుస్సేనీ పురా లో 33వ డివిజన్ మరియు 32 డివిజన్ కొంత భాగం మెయిన్ రోడ్డు వరకు 15లక్షలతో 200 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణం కొరకు మరో 5లక్షలతో ఇరువైపుల మురుగు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం నిరంతర ప్రక్రియ అని గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేశారని స్థానిక నాయకుల ప్రజల కోరిక మేరకు సుడా నిధులు మరియు ఇతర నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమాలలో డిఈ రాజేంద్ర ప్రసాద్,ఎఈ సతీష్,అజ్మల్ కాంగ్రెస్ నాయకులు రహ్మత్ హుస్సేన్,ఎండి తాజ్ ఆయా డివిజన్ల స్థానిక నాయకులు జక్కుల నాగరాణి మల్లేశ గౌడ్, ఎండి చాంద్, అస్తాపురం రమేష్, అస్థాపురం తిరుమల, షబానా మహమ్మద్, లయక్, సయ్యద్ ఖలీల్, ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి, చంద్రయ్య, ప్రవీణ్, గణేష్ ప్రసాద్ రెడ్డి, మహమ్మద్ భారీ, బషీర్, మాసూమ్ ఖాన్, ముల్కల కవిత, షెహన్నా, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజవాదానికి ట్రంప్‌కు వ్యతిరేకంగా ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో

- నిరసన కార్యక్రమం చేపట్టారు

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 04 తెలంగాణ పత్రిక



ములుగు జిల్లా జేడీ మల్లంపల్లి మండల కేంద్రంలో అమెరికా సామ్రాజ్యవాదానికి ట్రంపుకు వ్యతిరేకంగా ఎం సిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో నిరసనకార్యక్రమం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ లాటిన్ అమెరికా దేశమైన వెనుజులా ప్రభుత్వాన్ని సైనిక చర్యతో కరాకాస్ నగరాన్ని బాంబులతో పేర్చి అధ్యక్ష భవనాన్ని అమెరికా సైన్యంతో చుట్టుముట్టి ఆ దేశ అధ్యక్షుడు నికోలో స్ మధురోను ఆయన సతీమణి నీ అక్రమంగా అరెస్టు చేసి న్యూయార్క్ పట్టణానికి తరలించడానికి తీవ్రంగా ఖండించరు, అమెరికా సామ్రాజ్యవాది యుద్దోన్ మాది ట్రంపు వాషింగ్టన్ పాలకులు ప్రపంచశాంతికి ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా సైన్యంతో బాంబులతో నగరాన్ని పేల్చివేసి ప్రజాస్వామ్యక వామపక్ష ప్రభుత్వాన్ని కులదొయడాన్ని ఎంసిపిఐయు పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని అంతర్జాతీయ న్యాయ సూత్రాలను కాపాడుతూ అమెరికా పాలకుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు ,వెనుజుల ప్రజా ప్రభుత్వం నీ ఆ దేశ ప్రజల హక్కులను సర్వ భూమతాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రపంచ ప్రజలపై ఉన్నదని ప్రపంచ యుద్దోను మాదిట్రంపు చర్యలను ఖండించాలని కోరినారు. సామ్రాజ్యవాద కాంక్షతో వెనిజులా దేశం లో ఉన్నటువంటి ఖనిజ సంపద దోచుకోవడానికి కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఆ దేశ సంపదను కొల్లగొట్టడానికి ఈ దుశ్చర్యలకు పాల్పడ్డాడని మండిపడ్డారు,రానున్న రోజులలో అమెరికా సామ్రాజ్యవాదం విస్తరించడానికి సైనిక చర్యలతో అభివృద్ధి చెందుతున్న దేశాలపై దండయాత్ర చేసి ప్రపంచ పోలీస్ నేనే అని విర్రవీగుతూ ఆక్రమించుకోవాలని చూస్తున్నాడని వెనుజులా ప్రభుత్వాన్ని కూలదోయడాన్ని ప్రపంచ ప్రజలు గమనించాలని అన్నారు మొదటి ప్రపంచ యుద్ధంలో రెండో ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన సామ్రాజ్యవాదం మళ్లీ బుసలు కొడుతుందని అన్నారు సోషలిస్టు ప్రభుత్వాలు ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న సమయంలో అమెరికాలో వామపక్ష నాయకుడు మేయర్‌గా ఎన్నికగావడం ప్రపంచం మొత్తం సోషలిస్టు రాజ్యాలుగా ఏర్పడతాయని భయంతో ట్రంపు ఈ చర్యలకు పూనుకున్నారని అన్నారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ట్రంపును వాషింగ్టన్ ప్రభుత్వాన్ని శిక్షించాలని డిమాండ్ చేసినారు. వెంటనే వెనిజులా ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలి అధ్యక్షుడు ఆయన సతీమణి నీ విడుదల చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాస రాజన్న మాడిశెట్టి చిన్న మల్లయ్య వేముల శ్రీనాథ్ ఎక్కటి రవీందర్ రెడ్డి అయితే సూరయ్య సార సాంబయ్య సంఘ శంకర్ మతం కుమారస్వామి గంట రమణక్క తదితరులు పాల్గొన్నారు. ఇట్లు ఎంసిపిఐయు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య

## భారతి నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రంగోలి పోటీలు





పటాన్చెరు నియోజకవర్గం జనవరి 4 తెలంగాణ పత్రిక

భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీలో ఉన్న బీ పార్క్, వివేకానంద పార్కులలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రంగోలి పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి ఏర్పాటు చేయగా, ఆమె ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల సాంస్కృతిక ప్రతిభను ప్రోత్సహించడంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం తో పాటు వారి కళా నైపుణ్యాలను వెలికి తీస్తాయని పేర్కొన్నారు. రంగోలి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఉత్తమ బహుమతుల ను అందజేశారు. మహిళల ఉత్సాహం, చురుకైన భాగస్వామ్యం అభినందనీయ మని ఆమె ప్రశంసించారు. ఈ పోటీలకు అన్నపూర్ణ, ఉమ జడ్జీలుగా వ్యవహరించి, న్యాయమైన తీర్పుతో విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా సర్కిల్ అధ్యక్షురాలు శ్రీమతి రాణి యాదవ్, రామస్వామి, మాజీ కౌన్సిలర్ నాగమణి, మహిళా బీఆర్ఎస్ నాయకులు స్వర్ణలత, లక్ష్మి, అనిత, ఫాతిమా, రాధ, సునీత, బేబీ, అరుణ జ్యోతి, పద్మ, విజయలక్ష్మి, నస్రీన్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు. స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రామకృష్ణ స్ట్రీట్ అభివృద్ధికి అహర్నిశలు కృషి : జనంపల్లి

కూకట్‌పల్లి జనవరి 4 (తెలంగాణ పత్రిక)



రామకృష్ణ స్ట్రీట్ ను అన్నివిధాల మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కార్మికులను ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకాలు అందజేసిన అనంతరం పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత 40 సంవత్సరాల నుంచి కాలనీలో వివిధ అభివృద్ధి పనులను విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కాలనీలో పనిచేసే వివిధ కార్మికుల ను ప్రతి సంవత్సరం శాలువాతో సన్మానించి మెమొంటటోలు, నగదు బహు మతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు, కార్మికులతో కలసి ఎంతో విజయవంతంగా పనులు నిర్వహిస్తున్నామన్నారు. అలాంటి కార్మికులను సన్మానించడం ఎంతో అదృష్టంగా, గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావు రామచంద్ర రావు, కమిటీ సభ్యులు గుర్రం గాయత్రీ ప్రసాద్, చంగల్ రెడ్డి, శ్రీధర్ రావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, సూర్యనారాయణ, కిషోర్, పురుషోత్తం, కె.వి.రావు, రవి, కిరణ్, నరేందర్ రెడ్డి, సునీల్ పటేల్, రాఘవేందర్, కిరణ్ పంతులు, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా ఆర్టీసీ డ్రైవర్లకు కంటి పరీక్షలు





- పలు డిపోలలో 393 మంది డ్రైవర్లకు పరీక్షలు

సంగారెడ్డి జనవరి 04(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా ఆదివారం జిల్లా రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ఆర్టీసీ బస్ డిపోలలో డ్రైవర్లకు కంటి పరీక్ష శిబిరాలు నిర్వహించారు. సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, బిహెచ్ఎల్ ఆర్టీసీ బస్ డిపోలలో ఏర్పాటు చేసిన ఈ కంటి పరీక్ష శిబిరాలలో మొత్తం 393 మంది డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంతరావు తెలిపారు. సంగారెడ్డి డిపోలో 111 మంది డ్రైవర్లు, జహీరాబాద్ డిపోలో 123మంది, నారాయణఖేడ్ డిపోలో 93 మంది, బిహెచ్ఎల్ డిపోలో 66 మంది ఆర్టీసీ డ్రైవర్లకు రవాణా శాఖ అధికారులు, ఆయా ఆర్టీసీ డిపో మేనేజర్ల పూర్తి పర్యవేక్షణలో వైద్య బృందం డ్రైవర్లకు సమగ్రంగా కంటి పరీక్షలు నిర్వహించిందని తెలిపారు. డ్రైవర్ల ఆరోగ్యం మెరుగుపడటం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కు ఇది దోహదపడుతుందని జిల్లా రవాణా అధికారి అరుణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి అరుణ, ఆర్టీసీ ఆర్ ఎం, ఆయా డిపో మేనేజర్లు, వైద్యులు, నర్సులు, ఆర్ టి ఏ సిబ్బంది చందన్, స్రవంతి, నరేందర్, గౌతమ్ రాజ్, వెంకటేష్, గౌతమ్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్న బిక్ష్మ రెడ్డి మృతి బాధాకరం

**- కోదాడ మండల అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి,**

**కోదాడ : జనవరి 04 (తెలంగాణ పత్రిక)**



స్వాతంత్ర సమరయోధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్న బిక్ష్మ రెడ్డి మృతి బాధాకరమని ఆదివారం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్న బిక్ష్మా రెడ్డి అకాల మరణం చెందినారు వారి పార్థివదేహాన్ని సందర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని పార్థిహదేహానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, కాంగ్రెస్ పార్టీ తరపున వారికి అన్నివేళలా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య, కోదాడ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, గుడిబండ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రఫీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇర్ల నరసింహారెడ్డి, చింత సత్యమారెడ్డి, సోమపంగు శ్రీను, పులి పున్నయ్య, మహమూద్, తుమాటి రామిరెడ్డి, గోవిందరెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## సీనియర్ జర్నలిస్టు కురపాటి రామరాజుకు జన్మదిన శుభాకాంక్షలు

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 4:**




కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్టు కురపాటి రామరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ జర్నలిస్టు మాదగారి సుగ్రీవుడు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాజ్వాల ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు మాదగారి సుగ్రీవుడు మాట్లాడుతూ, కురపాటి రామరాజు జర్నలిజంలో అనుభవంతో పాటు విలువలతో కూడిన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. సమాజ సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దేవేందర్, ఎర్రం పెంటయ్య, పీట్ల శివకుమార్, గణేష్, నరేష్, నిరుడు శివకుమార్, రవీందర్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## హెల్పింగ్ హార్ద్ సొసైటీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**- క్యాలెండర్ ని ఆవిష్కరించిన బిఆర్ఎస్ ఎల్పి విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 4:**




జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్‌లోని హెల్పింగ్ హార్ద్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ని చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ, సామాజిక సేవా సంస్థలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ అవసరమైన వారికి చేయూతనందించడం అభినందనీయమని పేర్కొన్నారు. హెల్పింగ్ హార్ద్ సొసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ద్ సొసైటీ ఫౌండర్ & ప్రెసిడెంట్ తోటే విజయ్ కుమార్, సభ్యులు డాక్టర్ సత్యనారాయణ, అమల్, సందీప్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, డివిజన్ ఉపాధ్యక్షులు సయ్యద్ సాజిద్, నాయకులు బండ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలి

**- ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

**ముధోల్: 04 జనవరి (తెలంగాణ పత్రిక)**



విద్యార్థులు క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి విద్యాపీఠం హైదరాబాద్ తెలంగాణ శ్రీ సరస్వతి శిశు ఉన్నత పాఠశాలలో విభాగ్ స్థాయి ఖేల్ కూద్ ముగింపు రోజు ముఖ్యాతిథి హాజరయ్యారు. గత రెండు రోజులుగా నిర్వహించిన ఖేల్ కూద్ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులు విద్యార్థి దశలో ఉండే చదువుల్లో ముందుండాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణ ఉన్నట్లయితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చును పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ జిల్లా పాఠశాల అధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, పాఠశాల ప్రధానా చార్యులు సారథి రాజు,నాయకులు తాటివార్ రమేష్, మోహన్ యాదవ్,దేవోజీ భూమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వెనిజులా పై అమెరికా సామ్రాజ్యవాద దుర్మార్గపు దాడిని ఖండించండి

**- చమురుకోసమే వెనిజులా పై  అమెరికా దాడులు చేస్తోంది.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 4**



ఆయిల్ నిక్షేపాల కోసమే వెనిజులపై అమెరికా సామ్రాజ్యవాద దాడికి పాల్పడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.స్థానిక మంచికంటి భవన్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనిజులాపై బాంబుదాడులు అమెరికా సాగించిన సామ్రాజ్యవాద ఉగ్రవాద దాడి అని అన్నారు. వెనిజులా అధ్యక్షుడు మధురో అతని భార్యను కిడ్నాప్ చేసామని ట్రంప్ స్వయంగా ప్రకటించాడని ఇలా చేయడం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు. అమెరికా సైనిక ఉన్మాదపు చర్యను ప్రపంచానికి చూపెట్టిందని అన్నారు. వెనిజులా ప్రపంచంలోనే నాణ్యమైన చమురు నిలువలు కలిగి ఉందని ఆ చమురు నిల్వలను కాజేయడానికి అమెరికా కన్ను దీనిపై పడిందని అన్నారు.ఇరవై సంవత్సరాల క్రితమే మాజీ అధ్యక్షుడు హ్యూగో చావేజ్ చమురు పరిశ్రమలను జాతీయం చేశారని దీని ద్వారా వచ్చిన ఆదాయాలను కొన్ని దశాబ్దాలుగా విద్య వైద్యం గృహ నిర్మాణం వంటి సామాజిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారని తెలియజేశారు. గతంలో కూడా అమెరికా ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడిందని సద్దాం హుస్సేన్ కూడా ఇలాగే నిర్బంధించి చంపారని తెలిపారు. ప్రపంచ దేశాలు అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వెనిజులాకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు కాళంగి హరికృష్ణ నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల వల్ల స్నేహభావం, ఐక్యత పెరుగుతాయి

**- రాయపోల్ గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం**

**ఇబ్రహీంపట్నం జనవరి 04(తెలంగాణ పత్రిక ):**



క్రీడల వల్ల స్నేహభావం, ఐక్యత పెరుగుతాయని, అలాగే క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని రాయపోల్ గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో సంక్రాతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న రాయపోల్ ప్రీమియర్ లీగ్-5 సీజన్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడల వల్ల యువకులు శారీరకంగా, మానసిక దృడత్వంతో పాటు, స్నేహాభావం పెంపొందించడానికి క్రీడలు ఎంతోగాను దోహదపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి,వార్డ్ సభ్యులు పాశం నర్సింహా, సందీప్ రెడ్డి,దొండ శ్రీధర్ రెడ్డి,రావుల ప్రవీణ్,అచ్చన శ్రీకాంత్, నాయకులు దొండ రమణరెడ్డి, రాసురి యాదయ్య,పట్నం మల్లేష్,అచ్చన శంకర్,బయ్య సుధాకర్, స్పాన్సర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత ఎల్లమ్మబండగా తీర్చిదిద్దుతాం : కుమార్ యాదవ్




**కూకట్‌పల్లి జనవరి 4 (తెలంగాణ పత్రిక)**

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో మేరా యువ భారత్ సభ్యులు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ నేతృత్వంలో మత్తు పదార్థాల అవగాహన కొరకు ఆదివారం యువ చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ అప్పారావు, నాయకులు రవీందర్ రావు, నర్సింగ్ యాదవ్, దుర్గప్రసాద్, జిల్లా గణేష్, కృష్ణంరాజు, స్రవంతి, సయ్యద్, మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత ఎల్లమ్మబండగా తీర్చిదిద్దడానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. గంజాయి మహమ్మారి వలన నిర్వీర్యం అవుతున్న యువత జీవితాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నదన్నారు. అలాగే యువత సేవ మార్గాన్ని ఎంచుకొని సమాజ సేవలో ముందుండటానికి ప్రయత్నం చేస్తే చెడు ఆలోచనల నుండి మంచి మార్గంలోకి రావచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో రెహమాన్, యూత్ సభ్యులు రామకృష్ణ, సందీప్, సాయికృష్ణరెడ్డి, అశోక, బాలుయాదవ్, నాగరాజు, రవి, సురేష్, చాంద్ పాషా, భరత్ , శ్యాంసన్, సాయి, పెద్దఎత్తున యువత, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేసే ఆర్యవైశ్యులకు రాజకీయంగా అవకాశాలు కల్పించాలి : దారం సతీష్ గుప్తా



**కూకట్‌పల్లి జనవరి 4 (తెలంగాణ పత్రిక)**

ప్రజలకు ఎన్నో సేవలందిస్తున్న ఆర్యవైశ్యులకు రాజకీయంగా అవకాశాలు ఇస్తే సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎంకేఆర్ ఫౌండేషన్ చైర్మన్, మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి దారం సతీష్ గుప్తా అన్నారు. బాలానగర్ మండల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 300 డివిజన్ లలో సుమారు 5 లక్షల మందికి పైగా ఆర్యవైశ్యులు ఉండడంతో అన్ని పార్టీలు 50 సీట్లకు పైగా ఆర్యవైశ్యులకు కేటాయించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్యులు కీలకపాత్ర పోషిస్తారని కోరుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## సదాశివనగర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా: గణేష్ నాయక్



**సదాశివనగర్, జనవరి 4 (తెలంగాణ పత్రిక):**

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు సదాశివ నగర్ మండల సర్పంచ్ ఫోరం కమిటీని ఎన్నుకున్నారు.సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా బానోత్ గణేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల ఫోరం అధ్యక్షుడు మాట్లాడుతూ సర్పంచుల సమస్యల కోసం నిరంతరం కృషిచేసి వారికి అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యానాయక్, సీడీసీ చైర్మన్ ఇర్షద్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగా గౌడ్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు సురేందర్ రాథోడ్,మాజీ వైస్ ఎంపీపీ రూపేందర్ రెడ్డి, దేవేందర్, విండో మాజీ అధ్యక్షులు సదాశివ రెడ్డి, శంకర్ నాయక్, దేవేందర్, హరి, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పైన అప్రమత్తంగా ఉండాలి

**– సీఐ ఆర్ సంతోష్**




**ఆత్మకూర్ : జనవరి 04, (తెలంగాణ పత్రిక):**

ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలు రోడ్డు పైన అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్ సూచించారు. ఆదివారం ఆయన గ్రామస్తులకు ప్రయాణికులకు సైబర్ నేరాలు రోడ్డు భద్రత పైన అవగాహన కలిగించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇటీవల సైబర్ క్రైమ్ రోజురోజుకు పెరుగుతుందని సెల్ ఫోన్లో అన్ వాంటెడ్ యాప్‌లను ఓపెన్ చేయకుండా ఉండాలన్నారు. అపరిచిత ఫోన్ కాల్స్ తో ఆధార్ గాని ఏటీఎం కార్డుల నంబర్ గాని ఓటీపీలు షేర్ చేయవద్దన్నారు. వాటి వల్ల మీ బ్యాంక్ ఖాతాలోని డబ్బులు సైబర్ నేరగాళ్లు స్వాధీనపరుచుకుంటారని తెలియజేశారు సైబర్ నేరగాల్లా ఉచ్చులో పడవద్దు అని ఆయన అన్నారు. రోడ్ల మీద ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సెల్ ఫోన్ వాడుతూ డ్రైవ్ డ్రైవింగ్ చేయరాదన్నారు. సేఫ్టీ కోసం హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని అట్లాంటి వాటిపైన మోటార్ వాహనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి ఏఎస్ఐ రవీంద్ర చారి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసిన కస్తూరి సరిత సురేష్



**చిలుకూరు జనవరి 04: ( తెలంగాణ పత్రిక )**

ఈ నెల 3న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో భక్తి భావంతో మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం తెలంగాణలో సర్పంచులుగా వార్డు మెంబర్లుగా పోటీ చేసి గెలిచిన వారిని మరియు పోటీ చేసి ఓడిన అభ్యర్థులను కలవడం జరిగింది. అలాగే రాబోయే మున్సిపల్ మరియు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కూడా తెలంగాణ నుండి పోటీలో పాల్గొనాలని అన్నారు. ఈ తరుణంలో చిలుకూరు జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన కస్తూరి సరిత సురేష్ వారు పవన్ కళ్యాణ్ ని కలవడం మాకు చాలా సంతోషంగా ఉంది చిన్న స్థాయి వారిని కూడా ఇలా కలిసి ప్రోత్సాహించిన మా దైవ సమానులు పవన్ కళ్యాణ్ గారి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పోగొట్టుకున్న భక్తుడి బంగారు ఉంగరాన్ని తిరిగి అందించిన సీఐ వెంకట్

**– సిబ్బందిని అభినందించిన సీఐ వెంకట్**

**తెలంగాణ పత్రిక, సూర్యాపేట జనవరి 4**

సూర్యాపేట పట్టణంలో స్థానిక వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పోగొట్టుకున్న బంగారు ఉంగరాన్ని పోలీసులు చాకచక్యంగా స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించారు. జేజే నగర్‌కు చెందిన వర్రే వెంకటేశ్వర్లు ఆదివారం ఉదయం ఆలయంలో కొబ్బరికాయ కొడుతుండగా, అతని చేతికి ఉన్న 8 గ్రాముల ఉంగరం జారి పడిపోయింది. ఈ మేరకు బాధితుడి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా పిర్యాదుపై పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకట్ తక్షణమే స్పందించారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు, కానిస్టేబుళ్లు నరేందర్, నవీన్‌లను తక్షణమే ఆలయం వద్దకు పంపించారు. సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఉంగరాన్ని గుర్తించి బాధితుడికి ఉంగరాన్ని అందజేసినట్లు సీఐ తెలిపారు. పోలీసుల వేగవంతమైన స్పందనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిజాయితీగా పనిచేసిన సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం



బాధితుడు సిఐకు కృతజ్ఞతలు తెలిపారు.

## జనతా గ్యారేజ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఘన ఆవిష్కరణ

**తెలంగాణ పత్రిక జనవరి 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర మంత్రివర్యులు శ్రీపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించబడింది. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ, వ్యాపార సంస్థలు కేవలం లాభాలకే పరిమితం కాకుండా, సమాజానికి మేలు చేసే కార్యక్రమాల్లో కూడా ముందుండాలని సూచించారు. జనతా గ్యారేజ్ సంస్థ సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకులు, వ్యాపారవేత్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఉమ్మినేని కృష్ణ ఇమాం భాయ్ సూర్య పెళ్లి యుగంధర్ ఒట్టికొమ్ము శ్రీనివాసరెడ్డి మందమడుపు నాగేశ్వరరావు వెనిగళ్ళ నాగేశ్వరరావు చింతమల గురుమూర్తి మొగిలిచర్ల సైదులు రామకృష్ణారెడ్డి కాంపాటి రమేష్ కరాటే వేణు ఈ కార్యక్రమంలో పాల్గొని జనతా గ్యారేజ్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అలాగే జనతా గ్యారేజ్ యాజమాన్యం మాట్లాడుతూ, వినియోగదారుల విశ్వాసమే తమ సంస్థకు ప్రధాన బలమని, భవిష్యత్తులో మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘన విజయం సాధించడంతో పాటు, పాల్గొన్న అతిథులందరూ జనతా గ్యారేజ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## పెబ్బేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులైన రిపోర్టర్లకు ఘన సన్మానం

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 04:**

గత నెలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన రిపోర్టర్లను పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. రంగాపూర్ గ్రామానికి చెందిన నందీశ్వర్ ఉప సర్పంచ్‌గా, అదే గ్రామానికి చెందిన మిద్దె రాములు వార్డు మెంబర్‌గా విజయం సాధించారు. అదేవిధంగా కొత్తకోట మండలం పామాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు వార్డు మెంబర్‌గా గెలిచి ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు అందరూ కలిసి నూతన ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవతో పాటు పాత్రికేయ వృత్తిలోనూ నిబద్ధతతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ పరుశ రాముడు, గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు, అబ్దుల్ హేస్సేన్, సభ్యులు బాలరాజు,




రాజేంద్రప్రసాద్, విజయ్, చిరంజీవి, అతీక్ పాషా, మన్నెం, రాంబాబు, సి. రమేష్, బి. రమేష్, విజయ్ కుమార్, బాషా, తరుణ్, మహేష్, ప్రకాష్, నాగరాజు, గోపాలకృష్ణ, రామకృష్ణ, బీసన్న, కుమార్, రవి, ఎల్లస్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కంచిరావుపల్లి గ్రామంలో హెల్త్ క్యాంపుకు అపూర్వ స్పందన





**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 04:**

పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అరుణ జైపాల్ ఆధ్వర్యంలో జనని హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్‌కు గ్రామ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా నిర్వహించిన ఈ శిబిరంలో మహిళలు, చిన్నపిల్లలు సహా 150 మందికి పైగా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్‌లో డాక్టర్ ఎన్. జయచంద్ర రెడ్డి, డాక్టర్ ప్రియాంక రెడ్డి, పాల్గొని గ్రామస్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించారు. వివిధ ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన చికిత్సలు, సలహాలు అందించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించినందుకు డాక్టర్ ఎన్. జయచంద్ర రెడ్డి, డాక్టర్ ప్రియాంక రెడ్డి, గ్రామ ప్రజలకు, సర్పంచ్ అరుణ జైపాల్ కి, వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. హెల్త్ క్యాంప్‌కు విచ్చేసిన డాక్టర్లను సర్పంచ్ అరుణ జైపాల్, వార్డు సభ్యులు ఘనంగా సన్మానించి, వారి సేవలను ప్రశంసించారు. గ్రామంలో ఇలాంటి ఆరోగ్య శిబిరాలు మరిన్ని నిర్వహించాలని గ్రామస్తులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## మాజీ మంత్రి హరీష్ రావు పై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫైర్

**సంగారెడ్డి జనవరి 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...**

సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హరీష్ రావు పై ఫైరయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు మచ్చుకి తెలంగాణలో ప్రజలు నీళ్లు తాగుతున్నట్లు మంత్రి హరీష్ రావు మాట్లాడటం ఆశాస్పదమని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. స్వతంత్రం వచ్చిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యాం కాంగ్రెస్ సాయం లోని నిర్మించారని ఆయన గుర్తు చేశారు. ఇరిగేషన్ పై తనకు ఉన్నంత తెలివి ఇంకెవరికి లేదన్నట్లు హరీష్ రావు ప్రజెంటేషన్ మాట్లాడడం ఆశాస్పదమని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం కట్టక మొదలు ఏ ఊర్లో కూడా ఎక్కడా ప్రజలు నీళ్లు




మంచినీళ్లు తాగలేరని కాళేశ్వరం కట్టాకే మంచినీళ్లు తాగుతున్నారని ఆయన తెలపడం విడ్డూరమని ఆయన తెలిపారు. మొత్తం డ్యాములు కట్టడం ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినంక కూడా నేనే మంత్రి అన్నట్టు మాట్లాడి తనకే మొత్తం తెలుసు అని రీతిలో మాట్లాడటం ఆయనకే వదిలేస్తున్నామని తెలిపారు. ప్రతిదానికి నూరు 150 మాటలు చెప్పడం ఆయనకు బాగా అలవాటని నీళ్లు తాగినట్టు మాట్లాడటం ఆయన నైజాం, ప్రతి మనిషికి ఉన్నది తెలివి ప్రతి మంచి ప్రజెంటేషన్ ఇస్తారు కానీ ఇలాంటి ప్రజెంటేషన్ ఇవ్వడం హరీష్ రావు లాగా దొడ్డి దారిన ఆరోపించడం ఎవరికి తెలవదని ఆయన తెలిపారు. ఉమ్మడి తెలంగాణలో ఉన్నప్పుడు ప్రాజెక్టులు కట్టారు నీళ్లు తాగారు మరి ఇప్పుడు కూడా తాగుతున్నారు కానీ మేమే చేశాము కాళేశ్వరం మేడిగడ్డ అని ప్రజలకు మెప్పించడమే గాని వారు చేసింది ఏమీ లేదని ఆయన మండిపడ్డారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# 10న కోదాడలో కర్ల రాజేష్ సంతాప సభను జయప్రదం చేయాలి

- కర్ల రాజేష్ మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మౌనం వీడాలి.

చిలుకూరు జనవరి04:( తెలంగాణ పత్రిక )

దళిత యువకుడు కర్ల రాజేష్ మరణం పోలీసుల అక్రమ నిర్బంధం వల్లే జరిగిందని ఎమ్మార్పీయస్ నాయకులు అన్నారు.ఆదివారం చిలుకూరు మండలంలోని చెన్నారిగూడెం, ఆచార్యులగూడెం, జెర్రిపోతుల గూడెం గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ ముఖ్య కార్యకర్తల చైతన్య సమావేశాలు ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా చిలుకూరు మండల ఇంచార్జీలు ఎంఎస్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర,స్వామి మాదిగలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ మృతికి సంబంధించిన ఆధారాలు ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ మీడియా ముందు,అధికారుల ముందు





బాదితుల పక్షాన బట్టబయలు చేస్తున్నారు అని కర్ల రాజేష్ మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి అని గతంలో మరియమ్మ మృతిపై పోరాడిన మంత్రి ఉత్తమ్ ఇప్పుడు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటం విడ్డురమని మంత్రి మౌనం వీడాలిఅని అన్నారు. పోలీసుల క్రమ నిర్బంధమే రాజేష్ ప్రాణం తీసిందని ఆధారాలు చూపిస్తున్నా కుల వివక్షతతోనే బీసీ సామజిక వర్గానికి చెందిన సీఐపై చర్యలు తీసుకుని తమ సామాజిక వర్గానికి చెందిన సురేష్ రెడ్డిని కాపాడే కుట్రలకు పాల్పడుతున్నారని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఈ నియోజకవర్గంలో అన్యాయం జరుగుతుంటే స్పందించరా? అని ప్రశ్నించారు.ప్రభుత్వం తక్షణమమే ఈ సంఘటన పై స్పందించాలని ఒకవేళ ప్రభుత్వం త్వరగా స్పందించకపోతే ఉద్యమాన్ని గ్రామ గ్రామానా ఉధృతం చేస్తామని ఈ నెల 10 వ తేదీన కోదాడ పట్టణంలో ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో కర్ల రాజేష్ సంతాప సభ ను భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని ఈ సభకు గ్రామ గ్రామాన మాదిగలు ఇండ్లకు తాళలు వేసి తరలి వచ్చి మాదిగల ఆత్మగౌరవాన్ని చాటాలని అన్నారు. ఈ సమావేశాల్లో చెన్నారి గూడెం, ఆచార్యుల గూడెం, జెర్రిపోతుల గూడెం నాయకులు కాంపాటి పరుశరాములు మాదిగ,సైదులు మాదిగ, బిక్షం మాదిగ, తృమాతంగి రవి మాదిగ,వెంకటయ్య మాదిగ,వీర స్వామి మాదిగ, శ్రీనివాస్ మాదిగ,జయమ్మ మాదిగ,నాగరాజు మాదిగ, శ్రీకాంత్ మాదిగ, వీరేందర్ మాదిగ, వంశీ మాదిగ, వీరబాబు మాదిగ, మిన్ను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ 217 జన్మదినోత్సవం

చిలుకూరు జనవరి04: ( తెలంగాణ పత్రిక )

అంధుల లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ 217 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు.ఆదివారం హైదరాబాద్ మలక్ పేట లోని లూయిస్ బ్రెయిలీ పార్కులో ఫెడ్ సంస్థ అధ్యక్షులు గంగారం,ప్రధాన కార్యదర్శి చెరుకు నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జన్మదినోత్సవ కార్యక్రమంలో పాల్గొని లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఫ్రెంచ్ విద్యావేత్త, సృష్టికర్త, అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ ఎందరో అందుల చీకటి జీవితాల్లో వెలుగులు నింపి కళ్ళు కనిపించని వారికి భవిష్యత్తుపై ఆశలు కల్పిస్తూ వారి జీవితాల్లో జ్ఞాన జ్యోతిని వెలిగించారనీ కేవలం స్పర్శతోనే అక్షరాలను గుర్తు



పట్టి.. అంధులకు ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలుసుకునే విధంగా ఓ భాషను కనిపెట్టారనీ దీంతోనే నేడు ఎందరో అంధులు చదువుకుంటూ మంచి ఉన్నతమైన ఉద్యోగాలను సాధిస్తున్నారని లూయిస్ బ్రెయిలీ జన్మదినోత్సవ వేడుకలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా అన్ని ప్రభుత్వకార్యలయాల్లో నిర్వహించవలసి ఉన్నప్పటికీ తూతూ మంత్రంగానే ఆయన జన్మ దినోత్సవాన్ని నిర్వహిస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ముఖ్యంగా అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ జన్మదినోత్సవాన్ని పురస్కరించోనైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు చెప్పిన విధంగా వికలాంగుల పెన్షన్ 6000 పెంచడంతోపాటు,ఆర్టీసీలో వికలాంగులకు100% రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని రాష్ట్రంలో వికలాంగుల అట్రా చిట్టి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని ముఖ్యంగా వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగించాలని స్థానిక సంస్థలు ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఫెడ్ సంస్థ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, సూర్యాపేట శ్రీనివాస్, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్,స్పెషల్ బిఈడి అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు వాంకుడోత్ లాల్ సింగ్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థినేత బండి శ్రీనివాస్,విద్యార్థి సంఘం నాయకుడు ఎర్ర నరసింహం,కుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కవచ్ వాహన తనిఖీల్లో పట్టుబడ్డ గంజాయి

- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, జనవరి 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన ఆపరేషన్ కవచ్ కార్యక్రమం గణనీయమైన ఫలితాలను ఇస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా అంతర్ రాష్ట్ర దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు తగ్గుదల, గంజాయి రవాణా వంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టడంతో పాటు జిల్లాలో నేరాలు అదుపులోకి తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో రాత్రి వేళల్లో జిల్లా వ్యాప్తంగా ప్రతి వాహనం తనిఖీ చేస్తున్నారు. ఆపరేషన్ కవచ్ లో భాగంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నరసన్న పల్లి చౌరస్తా వద్ద శనివారం రాత్రి సమయంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆటోను ఆపి అనుమానంతో తనిఖీ చేయగా అందులో ఏర్పడకుండా దాచిన గంజాయిని గుర్తించారు. వెంటనే ఆటోలో గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితులను పట్టుకుని అరెస్టు చేశారు. రాత్రి తీవ్ర చలిలోనూ విధులు నిర్వహిస్తూ అప్రమత్తతతో వ్యవహరించి గంజాయి రవాణా చేస్తున్న నేరస్తుల



పట్టివేతలో కీలక పాత్ర పోషించిన ఏ ఎస్సై నర్సయ్య, హెడ్ కానిస్టేబుళ్ళు సుబ్బారెడ్డి, రెడ్డి నాయక్, సంతోష్, బలరాం, భూపతి లను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించి క్యాష్ రివార్డుతో సత్కరించారు.

# ఎస్.టి.యు.టి.ఎస్. నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆ విష్కరించిన

- జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి

జనవరి 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆదివారం న గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి చే ఎస్.టి.యు.టి.ఎస్. క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ టి యు టి ఎస్ 80 సంవత్సరాల చరిత్ర గల ఉపాధ్యాయ సంఘం అని, నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల సాధనలో జిల్లా కమిటీ చేస్తున్న కృషి అభినందనీయం అని వారు అన్నారు. అలాగే జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు ఏవైనా ఉన్నా, వాటిని నా దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం సాధించడంతో పాటు, భద్రాద్రి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతీ పాఠశాల ఒక ఉత్తమ విద్యాకేంద్రంగా మారాలని, ప్రభుతం ప్రవేశ పెడుతున్న విద్యాసంస్కరణలను సమర్ధవంతంగా అమలు చేయాలని, నాణ్యమైన విద్య



అందించడమే ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని, స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో ఎస్.టి.యు. టి.ఎస్. భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఎండి.లాల్ మహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటికెన.వెంకట రమణ, జిల్లా గౌరవ అధ్యక్షుడు బండి.సుబ్బారావు, మహిళా ఉపాధ్యాయులు శారద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో సేవారత్న డాక్టర్ కందుల సుధాకర్ కు విశిష్టకవి పురస్కారం

తెలంగాణ పత్రిక జనవరి 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆంధ్ర సారస్వత పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ గుంటూరు జిల్లా వారు అమరావతిలో నిర్వహించిన టువంటి మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్య అతిథిగా మార్షెల్స్ దేశ ప్రధాని గోకుల్ ముకుంద్ హాజరయ్యారు. ప్రముఖ కవి నటుడు సేవా రత్న అవార్డు గ్రహీత కందుల సుధాకర్ ఖమ్మం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి కవి సమ్మేళనంలో "అంపశయ్య పై ఆబల "అనే కవిత శీర్షికకు గాను ఆయనకు విశిష్ట కవి పుష్కారం తో పాటు ఆయనను బంగారు పతకము మరియు ప్రశంసా పత్రం సాధించారు.ఇందుకుగాను ఆయన ఖమ్మం జిల్లా ప్రజలకు మూడవ తెలుగు మహాసభల శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ఎప్పుడు వెలుగుతూ ఉండాలని ఆయన పేర్కొన్నారు.

# తోటి బాల్య మిత్రుడి కుటుంబానికి మానవీయ భరోసా భరత్ కుటుంబానికి రూ.1,06,500 ఆర్థిక సహాయం అందజేత



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 4:

పెబ్బేరు పట్టణ కేంద్రం శ్రీ రాఘవేంద్ర విద్యా నిలయం, పెబ్బేరు 2011 2012 ఎస్ఎస్సీ బ్యాచ్కు చెందిన తోటి మిత్రులు తమ బాల్య మిత్రుడు పి.భరత్ కుటుంబానికి మానవీయతకు నిలువెత్తు నిదర్శనంగా ఆర్థిక సహాయం అందించారు. గతంలో ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన భరత్ కుటుంబానికి భరోసాగా రూ.1,06,500 (ఒక లక్ష ఆరు వేల ఐదు వందల రూపాయలు)ను ఆయన భార్య శిరీష, పిల్లలు మరియు తల్లిదండ్రులకు ఆదివారం శాఖాపూర్ వై లో అందజేశారు. తోటి మిత్రుడు అతి చిన్న వయసులోనే కన్నుమూయడం ఎంతో బాధాకరమని పేర్కొన్న స్నేహితులు, భరత్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అందరూ కలిసి తమకు తోచినంతగా విరాళాలు సేకరించి ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో జక్కుల రాఘవేందర్, కుర్వ కేశవులు, వెంకటేష్, మహేష్, భాస్కర్, చెన్నరాయుడు, కురుమూర్తి, రాము, గణేష్, శివ, సత్తి ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు. స్నేహబంధం, మానవీయ విలువలకు ఉదాహరణగా నిలిచిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

# బోధన్ శ్రీకచక్రేశ్వర శివాలయంలో మహాశివరాత్రి జాతరకు స్టీల్ కొటేషన్ల ఆహ్వానం





తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండల జనవరి. 4.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పవిత్ర పుణ్యక్షేత్రశీ శ్రీ ఏక చక్రేశ్వర శివాలయ దేవస్థానంలో2026 మహాశివరాత్రి జాతరకు శివాలయంలో అన్ని ఏర్పాట్ల నిర్వహణకు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు కీలక ప్రకటన విడుదల చేశారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా ఆలయ అలంకరణ కోసం రంగులు వేయడం విద్యుత్ దీపాలు లైటింగ్ బార్కెట్లు సౌండ్ సిస్టం భక్తుల సౌకర్యం కోసం బారికేడ్ల ఏర్పాటు క్యూలైన్లు మరియు పూల అలంకరణ టెంట్ల ఏర్పాటు స్టీల్ కొటేషన్లను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రాములు తెలిపారు. ఆసక్తిగల కాంట్రాక్టర్లు తమ టెండర్లను. 2026. 11.వ తారీకు మధ్యాహ్నం 12 గంటల లోపు సమర్పించాలని అదేరోజు మధ్యాహ్నం 2. గంటలకు పర్యవేక్షణలో స్టీల్ కవర్ రెండు తెరిచి అర్హులైన వారికీ ఎంపిక చేస్తారు పనిని సకాలంలో పూర్తి చేయడంతో పాటు భద్రత ప్రమాణాలను పాటిస్తూ హామీ పత్రం ఇవ్వడం జరుగుతుంది. పూర్తి వివరాల కోసం ఆలయ నోటీసు బోర్డును సంప్రదిం చాలని కోరారు.

# కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 4:
మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద్‌తో కలిసి కేసీఆర్‌ను కలసి ఆశీర్వాదం తీసుకున్నారు.

## అమరచింతలో మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జనవరి 4



అమరచింత భారతీయ జనతా పార్టీ పట్టణమున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహ సమావేశం నిర్వహించారు. సభాధ్యక్షురాలుగా పట్టణ అధ్యక్షులు మంగా లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సభా వేదికగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మేరువ రాజు పట్టణ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,ఉపాధ్యక్షులు ఒగ్గు వెంకటేష్, భీమ్సేన్, కోశాధికారి సంభారీ సత్యనారాయణ, సీనియర్ నాయకులు నరాల నారాయణ,మరాఠీ అశోక్ సన్నాహక సమావేశంలో పార్టీ కార్యకర్తలకు ఎన్నికల దిశా నిర్దేశం చేశారు .ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని , మున్సిపాలిటీ లో విజయఢంఖ మోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ పట్టణ పూర్వ అధ్యక్షులు క్యామ భాస్కర్ ముష్టి విజయ్ సీనియర్ నాయకులు యమ్ జగన్నాథం, నరసింహులు గౌడ్, పారుపల్లి సురేష్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి , ఒగ్గు పాండు, రామక్రిష్ణ రెడ్డి,వీరన్న గౌడ్, రామ్ మూర్తి , అజంత తిరుమలేశ్ ,వెంకటేష్ ,రామకృష్ణా రెడ్డి, భూత్ అధ్యక్షులు క్యామ భరత్, స్వాగత్ నరసింహ, గొల్ల శ్రీను, వేద విష్ణు,కుమ్మరి శ్రీను,అర్జున్, తోకలి వెంకటేష్, నామాల నరేష్,తిరుమల సత్యనారాయణ,అరెంధర్ రెడ్డి ,తిరుమల నరసింహ, తోకలి గణేష్, మేర్వ శ్రీధర్, పారుపల్లి ఊశన్న, గోవర్ధన్ ,అడవన్న ,హరికృష్ణ ,సందీప్, భాగ్య రాజ్ ,ఉదయ్ గౌడ్, శ్రీ రామ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ కుటుంబాని పరమర్శించిన షబ్బీర్ అలీ

భిక్కనూరు,జనవరి 04 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూర్ పట్టణ కేంద్రానికి చెందిన గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ గారి అల్లుడు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదివారం రోజున కామారెడ్డి పట్టణంలోని వారి అల్లుని నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ, ఈ విషాద సమయంలో వారికి ధైర్యం చెప్పి మనోధర్యంతో ముందుకు సాగాలని సూచించారు, నియోజకవర్గం లోని విధవ మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఢీ.. ఆక్టివాపై వెళ్తున్న యువతి మృతి

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 4 తెలంగాణ పత్రిక



రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని డైమండ్ పాయింట్ ఎదురుగా, సాయి కాలనీ రోడ్డులో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువతి మృతి చెందింది. బీరంగూడలోని మజిల్ టాక్ జిమ్‌లో పనిచేస్తున్న ఉమామహేశ్వరి (28) విధులకు వెళ్లేందుకు ఆక్టివా స్కూటీపై బయలుదేరిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆమెకు తల, ఎడమ చేతి భాగాల్లో తీవ్ర గాయాలు కాగా, సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. APSRTC బస్సు (AP39 ULi4556) ఢీకొనడంతో పాటు, బస్సు వెనుక టైరు ఎడమ భుజంపై ఒత్తుకోవడంతో ఆమె కింద పడిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై మృతురాలి తల్లి గంటా సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రామచంద్రాపురం పోలీసులు తెలిపారు.

# సదాశివపేట మండలంలో బిఆర్ఎస్ కు భారీ షాక్

-కాంగ్రెస్ పార్టీలో చేరిన పిఎసిఎస్ మాజీ చైర్మన్
-పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సదాశివపేట జనవరి 4( తెలంగాణ పత్రిక)





సదాశివపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తలిగింది. సదాశివపేట పిఎసిఎస్ మాజీ చైర్మన్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అనుచరుడు రత్నాకర్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఆదివారంకాంగ్రెస్ పార్టీలో చేరారు. టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎప్పటికీ పార్టీ అండగా ఉంటుందని, పార్టీలో తగిన గుర్తింపు ఇస్తామని తెలిపారు. సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ, సదాశివపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరిని కలుపుకొని పనిచేస్తామని తెలిపారు. అనంతరం పిఎసిఎస్ మాజీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో కలిసి పనిచేశానని, పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానన్నారు. తన సొంత ఖర్చులతో పార్టీ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.ఇంత చేస్తున్న మండల నాయకత్వం, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనకు గుర్తింపు ఇవ్వకపోవడం పై ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గ్రామంలో తాము చెప్పిన వ్యక్తికి పార్టీ సపోర్ట్ ఇవ్వకపోవడం బాధాకరమని, మధ్యలో వచ్చిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారని, గత 30 సంవత్సరాలుగా తన వెంట ఉంటూ తన కోసం జీవితాన్ని అంకితం చేసినా కూడా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నందుకు నిర్మల జగ్గారెడ్డికి, సదాశివపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు . ఇప్పటినుండి వెల్టూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. వీరితోపాటు సదాశివపేట మండలం మాచిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కె మోహన్, వెల్టూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చోటు,నాయకులు సురేష్,రాజు, మాచిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఆంజనేయులు, సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, సదాశివపేట కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, వెంకటాపురం సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్,నాయకులు ప్రభు, బింబాదర్ చారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ఆర్టీఐ కమిషనర్ల నియామకాల్లో బీసీలకు స్థానం కల్పించాలి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 4:(తెలంగాణ పత్రిక):-



సమాచార హక్కు చట్టం కమిషనర్ల నియామకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందనీ, బీసీలకు స్థానం కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈమెయిల్ లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ఏడు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం చీఫ్ కమిషనర్ మరియు నలుగురిని కమిషనర్ లుగా నియమిస్తే అందులో ఒక్క బీసీని కూడా నియమించకపోవడం చాలా బాధాకరమని గతంలో నియమించిన కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా అరవై శాతం పైగా ఉన్న బీసీలకు ఇలాగే అన్యాయం జరిగిందని గతంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిషనర్ల నియామకాలు బిసి రిజర్వేషన్ల హక్కులకు భంగం కలిగించడమేనని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించి బీసీలపై కాంగ్రెస్ యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.

# పెబ్బేరు పట్టణ ప్రజాగోసా బిజెపి భరోసా

-ఏడవ రోజు ప్రజా సమస్యల సేకరణ కార్యక్రమం బిజెపి పార్టీ

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 04 పెబ్బేరు:





రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భారతీయ జనతా పార్టీ పెబ్బేరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో "పట్టణ ప్రజాగోసా బిజెపి భరోసా" నినాదంతో నిర్వహిస్తున్న వార్డు వారీ ప్రజా సమస్యల సేకరణ కార్యక్రమం ఏడవ రోజుకు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు పట్టణంలోని అన్ని వార్డుల్లో ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటిని నోట్ చేసుకొని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెబ్బేరు మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇప్పటివరకు అన్ని వార్డుల నుంచి సేకరించిన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకునేలా కమిషనర్‌పై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న పెబ్బేరు సంత విషయంలో ఆదాయాన్ని అడ్డగించి, అభివృద్ధికి ఆటంకంగా మారిన టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల తీరును బిజెపి నాయకులు తీవ్రంగా ఎండగట్టారు. పెబ్బేరు పట్టణాభివృద్ధే భారతీయ జనతా పార్టీ పెబ్బేరు పట్టణ శాఖకు ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేస్తూ, ప్రజల్లో అభివృద్ధిపై చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కావలి క్రాంతి కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమా రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్. రంగస్వామి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సి. రామకృష్ణ యాదవ్, పట్టణ మాజీ అధ్యక్షులు కంచ ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్‌తో పాటు సంజీవరెడ్డి, చింతకాయల రమేష్, కార్తీక్ చారి, తోకల మహేష్, గంధం శివ, రవితేజ, అరుణ్, శివ నారాయణ, శ్రీకాంత్ యాదవ్, మల్లేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు గ్రామాల అభివృద్ధి సంక్షేమ పథకాలపై శ్రద్ధ చూపాలి

-జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

కామారెడ్డి, జనవరి 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంబిచ్కుంద మండల కేంద్రంలోని బండాయప్ప ఫంక్షన్ హాల్లో జుక్కల్ నియోజకవర్గంలోని నూతన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు , వార్డు సభ్యులతో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు , వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ లు అందరూ తమ విధులు పట్ల అవగాహన కలిగి ఉండాలని, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు ,వార్డు సభ్యులు పరస్పర సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. సర్పంచ్ ల విధి నిర్వహణలో వారికి పూర్తిగా స్వేచ్ఛ ఇవ్వాలని, అదేవిధంగా మహిళా సర్పంచ్ ల స్థానంలో కుటుంబ సభ్యులు జోక్యం చేసుకోకుండా, మహిళా సర్పంచ్ లు ముందుండి వారి యొక్క విధులు నిర్వహించాలని చెప్పారు. గత ప్రభుత్వంలో జుక్కల్ నియోజకవర్గం పూర్తిగా నిర్లక్ష్యానికి గురి అయ్యిందని ఇప్పుడు మనం అందరం కలిసి పునర్నిర్మాణం చేసుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేదుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో రోడ్లు, డ్రైనేజిలు, వీధి దీపాలు,త్రాగు నీరు, ప్రాథమిక ఆరోగ్యం మరియు ఇతర మౌలిక సదుపాయల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుదామని అన్నారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి ప్రతీ సర్పంచ్ కు తాను పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు. జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటూ దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలపడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. నియోజకవర్గంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం తన ఆశయం అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సర్పంచ్ లు హుందాగా వ్యవహరించాలని, పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరినీ కలుపుకొని వెళ్లాలని, గ్రామ అభివృద్ధిలో అందరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ప్రతీ ఒక్క సర్పంచ్ తమ గ్రామ పంచాయతీ కార్యాలయంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్దే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందే విధంగా పని చేస్తూ,మంచి పేరు ప్రఖ్యాతులు ఘడిస్తూ, గ్రామ ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోవాలని ఆశా భావం వ్యక్తం చేశారు. అదేవిధంగా సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు, గౌరవం ఉంటుందనివారు ఎప్పుడూ నా దృష్టిలో ఉంటారని, సమయం వచ్చినప్పుడు వారికి మంచి అవకాశాలు లభిస్తాయని భరోసా ఇచ్చారు. జుక్కల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 164 స్థానాలకు గానూ 127 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీబి అభ్యర్థులు ఘన విజయం సాధించి విజయ దుందుభి మోగించారాని, ఈ ఫలితాలతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితమైనదని సంతోషం వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో రాబోయే మున్సిపల్ , ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇంతకంటే మంచి ఫలితాలను సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా అందించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ , అన్ని మండలాల అధ్యక్షులు, ఏఎంసి చైర్మన్ లు,పార్టీ సీనియర్ నాయకులు, నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.